సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
ఆదివారం, 11 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 132
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

27న కేరళను తాకనున్న నైరుతి: ఐఎండి

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): నైరుతి రుతుపవనాలు ఈసారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ శనివారం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని మిగతా 2 లో..



## నేడు తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు

హైదరాబాద్,మే10(సాక్ష్యం): తెలంగాణ ఈఏపీసెట్ 2025 ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ స్ట్రీమ్ ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్‌కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఫలితాల విడుదలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి మిగతా 2 లో..

# పాక్ బరితెగింపు

## మాట తప్పిన పాకిస్తాన్ ఆర్మీ

- సరిహద్దుల్లో మళ్లీ డ్రోన్ దాడులు
- జమ్ముపై మళ్లీ డ్రోన్ల దాడి
- ఉల్లంఘనపై భారత్ ఆగ్రహం
- ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్టు ప్రకటన



న్యూఢిల్లీ,మే10 : భారత్ కు ఫోన్ చేసి..కాల్పుల విరమణ పాటిద్దామని బతిమాలుకున్న పాకిస్తాన్.. మళ్లీ మొదటగా తానే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది.ఐదు గంటల నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఇరు దేశాలు ప్రకటించాయి.కానీ డ్రోన్ దాడులు జరిగాయి. దీంతో జమ్మూలో బ్లాకౌట్ ప్రకటించారు. చీకటి పడగానే.. కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని ఇక్కడ సీజ్ ఫైర్ అమలు కావడం లేదని సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. పాకిస్తాన్ ప్రభుత్వం మాట ఆర్మీ వినడం లేదా అన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఒప్పందానికి వచ్చిన తర్వాత ఎందుకు కాల్పులు కొనసాగిస్తున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. పాకిస్తాన్ అధికార కేంద్రం ఇస్లామాబాద్ లో ఉందా.. రావుల్పిండిలో ఉందా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మిగతా 4 లో..

భారత్ పాక్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినట్లు ఇరుదేశాలు ప్రకటించాయి. అంతేకాకుండా.. దీన్ని భారత్, పాక్ సైతం ధృవీకరించాయి. అమెరికా తన మధ్యవర్తిత్వం వల్లనే.. భారత్ ,పాక్ లు కాల్పుల విరమణకు ముందుకు వచ్చాయని ప్రకటించుకున్నారు. అయితే ఇది జరిగిన కనీసం గంటల వ్యవధికూడా జరక్కముందే పాక్ ఈ నియమాన్ని ఉల్లంఘించింది. మరోసారి తన కుటీల బుద్దిని చాటుకుంది. అనంత్ నాగ్, బుగ్దామ్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ లతో దాడికి దిగింది. దీంతో పలు ప్రాంతాల్లో అధికారులు లైట్ అవుట్ ను ప్రకటించారు. ముఖ్యంగా దాయాది పాక్.. ఉధంపూర్, అఖ్నూర్,నౌషేరా, పూంచ్, రాజౌరి, మేంధార్, జమ్మూ, సుందర్బని, %=ూ% పురా, అర్నియా, కతువా మొదలైన ప్రాంతాల్లో పాక్ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించి మరీ కాల్పులకు తెలబడింది.ఈ క్రమంల జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా జమ్ము, శ్రీనగర్ ప్రాంతాల్లో బాంబు చప్పుళ్లు విన్పిస్తున్నాయని ట్విట్ చేశారు. దాయాది కాల్పులకు భారత్ గట్టిగానే కౌంటర్ లు ఇస్తుంది.

## భారత్ దాడిలో పాక్ ఎయిర్ బేస్‌లు ధ్వంసం

- కోలుకోలేని దెబ్బ కొట్టిన రక్షణ దళాలు
- దేశం కోసం భారత్ బలగాలు ఎప్పుడూ సిద్ధమే
- దేశ సార్వభౌమత్వానికి సవాల్ విసిరితే సహించేది లేదు
- రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టీకరణ
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక ఉగ్రవాదులు హతం
- వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు



న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): దేశ రక్షణ కోసం భారత సైనయం ఎల్లవేళలా సిద్దంగా ఉంటుందని రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడంలో ముందుంటామని అన్నారు. కొన్ని రోజులుగా భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఇరుదేశాల విదేశాంగ శాఖలు ప్రకటించాయి. ఈ ప్రకటన అనంతరం భారత సైనికాధికారులు మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై పాక్ అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని, అయినప్పటికీ మిగతా 2 లో..

## ఇండియా పాక్‌ల మధ్య కాల్పుల విరమణ

- వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఇరుదేశాలు పరస్పర అంగీకారం
- దెబ్బకు దిమ్మతిరిగిన పాక్
- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- యుద్ధం చేయడానికి సత్తా.. సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనిక శక్తిని చాటిన భారత్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్



న్యూఢిల్లీ,మే10 : దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి.. నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా... కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మిగతా 2 లో..

## కాల్పుల విరమణకు అంగీకారం

శాంతికి ఎప్పుడూ పాక్ కట్టుబడి ఉంటుంది
అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం
చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్

ఇస్లామాబాద్,మే10(సాక్ష్యం): కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు.శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిసైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై మిగతా 3 లో..



హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు 2025 అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ ప్రపంచ సుందరీ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత దేశం తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం

250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

హైదరాబాద్,మే10(సాక్ష్యం): నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-



కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ 2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మిగతా 3 లో..

# కాల్పుల విరమణపై అఖిలపక్షం

- ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు
- అన్ని విషయాలు సమగ్రంగా చర్చించాలి
- ప్రభుత్వానికి కాంగ్రెస్ డిమాండ్
- కాల్పుల విరమణను స్వాగతించిన ఒమర్



న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని మిగతా 3 లో..

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ మిగతా 4 లో..




## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపేగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్
- ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య



శ్రీసత్యసాయి,మే10(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థివదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళు లర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా మిగతా 3 లో..

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు

బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు




హైదరాబాద్,మే10(సాక్ష్యం): పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా మిగతా 2 లో..

# సంపాదకీయం

## గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భారత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్తాన్ అబద్ధాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రచారానికి తెరలేపింది. మాయలు కొట్టేయాలన్న తపనలో అబద్ధాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్ముకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జర్మన్ నియంత హిట్లర్‌ను మించిపోతే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ పక్కన దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్ధానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధంలో ఆషామాషీ కాదు. అ..ఆ..భారత్ బలగాలను దెబ్బ తీశామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్తవాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్తాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడుతున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలను నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడిలో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ రక్షణ వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్ధాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్తాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చిందంటోపాటు-, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్తాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెస్‌జ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పటికప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

## శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

హైదరాబాద్,మే10(సాక్ష్యం): నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# ఇండియా పాక్‌ల మధ్య కాల్పుల విరమణ

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపుకోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్-పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్థాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.




# భారత్ దాడిలో పాక్ ఎయిర్ బేస్‌లు ధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

భారత సైన్యం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని వెల్లడించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ దాడులకు తెగబడితే దీటుగా సమాధానమిస్తామని స్పష్టం చేశారు. భారత్‌పై కవ్వింపు చర్యలకు దిగి పాక్ తీవ్రంగా నష్టపోయిందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ప్రకటన తర్వాత శనివారం విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్ రా-400తోపాటు- బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన ఓఎ-17 నాశనం చేసిందంటూ పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. ఊూ-400 సేఫ్ అని.. భారత ఆర్మీకి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని ప్రార్థనా స్థలాలను భారత్ టార్గెట్ చేయలేదని చెప్పారు. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్‌లోని మన వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని పాకిస్తాన్ అసత్య ప్రచారం చేసిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఆర్మీ బేస్‌లను, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత సైన్యం ధ్వంసం చేసిందని చెప్పారు. ఇక పాకిస్తాన్ ఎలాంటి కవ్వింపు చర్యలకు దిగినా దీటుగా జవాబిస్తామని సోఫియా ఖురేషి హెచ్చరించారు. కొన్ని రోజులుగా భారత్‌పై పాక్ అవాస్తవాలు ప్రచారం చేస్తోంది. ఎస్-400, బ్రహ్మోస్ వ్యవస్థలపై వాళ్లు దాడి చేశారనడం అవాస్తవం. సిర్సా, జమ్మూ, బఠిండా, భుజ్‌లపై దాడి పాక్ దాడి చేశామని ప్రచారం చేసింది. అది కూడా అబద్ధం. నలియా, పఠాన్‌కోట్ వాయుసేన స్థావరాలకు నష్టం కలిగించామని, చండీగఢ్ ఆయుధాగారంపై దాడి చేసినట్లు- ఉంటుంది' అని భారత సైనికాధికారులు వివరించారు. విలేకర్ల సమావేశంలో ఆర్మీ అధికారి రఘు నాయర్, వ్యోమికా సింగ్న సోఫియా ఖురేషిలు మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ ఖాదియన్ ఖాన్, హఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు



పాక్ తప్పుడు ప్రకటనలు చేసింది. ప్రార్థనా మందిరాలపై భారత్ దాడి చేసిందని అంటోంది. భారత్ లౌకిక దేశం.. ప్రార్థనా మందిరాలపై ఎప్పుడూ దాడి చేయదు. మనం చేసిన ప్రతిదాడులతో పాక్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. పాకిస్థాన్ రాడార్, క్షిపణి రక్షణ వ్యవస్థలను నిర్వీర్యం చేశాం. కర్దు, సర్గోదా, జకోదాబాద్‌లోని పాక్ వాయుసేన స్థావరాలను భారత దళాలు ధ్వంసం చేశాయి. నియంత్రణ రేఖ పొడవునా పాక్‌కు తీవ్ర నష్టం కలిగించాం. కాల్పుల విరమణకు అంగీకరించినా నిరంతరం సైన్యం పూర్తి సన్నద్ధతతో మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు- అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా, జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన సోదరుడిత్ సహా 10 కుటు-ంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

# పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ



మొదటిపేజీ తరువాయి..

భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మ్థసైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# నేడు తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

చేశామని ఈఏపీసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్ స్పష్టం చేశారు. మే 9న నిర్వహించిన సమావేశం తర్వాత బాలకిష్టారెడ్డి సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదించారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ ఫలితాల వెల్లడికి అంగీకారం తెలపడంతో.. పరీక్షలు ముగిసిన వారంలోపే ఫలితాలు విడుదల చేస్తున్నట్లయ్యింది.



కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 29, 30 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన అగ్రికల్చర్ స్ట్రీమ్ పరీక్షకు 81,198 మంది, మే 2, 3, 4 తేదీల్లో ఆరు విడతల్లో నిర్వహించిన ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షకు 2,07,190 మంది హాజరయ్యారు. మొత్తం 2,88,388 మంది ఈ పరీక్షలు రాశారు. ఫలితాల వెల్లడి అనంతరం అధికారిక వెబ్‌సైట్ వెబ్‌సైట్ నుంచి ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సాధారణంగా ఈఏపీసెట్ ఫలితాలు విడుదలైన వెంటనే సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేస్తుంటారు. అయితే ఈ ఏడాది కౌన్సెలింగ్ కాస్త ఆలస్యమయ్యేలా కన్పిస్తోంది. అందుకు కారణం జాతీయ ఇంజనీరింగ్ కాలేజీలు, ఐఐటీల్లో ప్రవేశానికి సంబంధించిన జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇప్పటివరకు విడుదల కాకపోవడమే..! దీన్ని బట్టే రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రూపొందించడం జరుగుతుంది. మరోవైపు సీట్లకు ఏఐసీటీఈ నుంచి అనుమతి రాకపోవడం, కాలేజీలకు అనుబంధ గుర్తింపు మంజూరు ఇంకా పూర్తి కాకపోవడం కూడా ఈసారి కౌన్సెలింగ్ ఆలస్యమయ్యే అవకాశం కన్పిస్తోందనడానికి కారణాలుగా చెప్పవచ్చు.

# ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

మొదటిపేజీ తరువాయి..

భావిస్తాం. అయితే 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితులు లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు- ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర.



'నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు- 87 సెంమీలో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాం' అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెంమీ వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు- అంటారు. ఈ సంవత్సరం మాత్రం మొత్తం వర్షపాతం 87 సెంమీలో 105 శాతం ఉంటు-ందని అంచనా వేశారు. అంటే 91.35 సెంమీ వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు- లెక్క. దేశ వ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి నైరుతి రుతుపవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## కాల్పుల విరమణకు అంగీకారం

**మొదటిపేజీ తరువాయి..**

జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు క్రమంగా యుద్ధం దిశగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండగా, సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో యుద్ధ వాతావరణం పెరుగుతోంది. ఇదే సయమంలో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడుతూ, భారతదేశం తన దాడుల చర్యను ఆపితే, పాకిస్తాన్ కూడా అదే చేస్తుందన్నారు. ఈ ప్రకటన, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకుండా సంయమనం పాటించాలనే సంకేతాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం భారత్ పాకిస్తాన్‌లోని మూడు కీలక వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ స్థావరాలు షోర్కోట్‌లోని రఫీకీ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్, రావల్పిండిలోని నూర్ ఖాన్ (చక్లాలా) ఎయిర్‌బేస్‌లు ఉన్నాయి. భారత్ గగనతల-ఉపరితల క్షిపణులతో ఈ దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం ఏర్పడింది. అయినప్పటికీ పాకిస్తాన్ మాత్రం తమ వైమానిక దళ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎంత నష్టం జరిగినా కూడా పాకిస్తాన్ మాత్రం అదే పాట పాడుతోంది. మరోవైపు పాకిస్తాన్ తీరును చూసి టర్కీ సహా ఏ దేశాలు కూడా సపోర్ట్ చేయడం లేదు. చైనా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నా కూడా ప్రస్తుతం మాత్రం పాకిస్తాన్ ఏకాకిగా మారిపోయింది. ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో తమ దేశాన్ని కాపాడాలని పాకిస్తాన్.. అగ్రరాజ్యమైన అమెరికాను వేడుకుంది. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇండియాతో శాంతి ఒప్పందం కుదుర్చాలని వేడుకున్నారు. ట్రంప్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కానీ బేరసారాల కోసం వెళ్లిన పాకిస్తాన్‌కు ఇక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఈ విషయంలో మాత్రం పాకిస్తాన్ వెనక్కి తగ్గాలని మార్కో రూబియో సూచించారు. ముందుగా దాడులు చేసింది పాకిస్తాన్ కాబట్టి, భారత్ విషయంలో తప్పులేదన్నారు. ఈ క్రమంలో భారతదేశం తన దాడుల చర్యను ఆపేస్తే, మేము కూడా ఆపేస్తామని పాక్ ఉపప్రధాని అన్నారు. అందుకోసం చర్యలు తీసుకోవాలని అమెరికాను కోరారు.

### కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం

**మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం**

**కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి**

శ్రీనగర్,మే10(సాక్ష్యం): గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు



రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

### కాల్పుల విరమణలో డీజీఎంవోదే కీలక పాత్ర

**తొలుత డీజీఎంవోల మధ్యే సంప్రదింపులు**

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): మనదేశంలో కాల్పుల విరమణ ఒప్పందాలు, సరిహద్దు ఉద్రిక్తతల వేళ డీజీఎంవోదే కీలక పాత్ర. రెండు దేశాల మధ్య ఘర్షణాత్మక వాతావరణం ఏర్పడినప్పుడు తొలుత డీజీఎంవోల మధ్యే సంప్రదింపులు కొనసాగుతాయి. ఉద్రిక్తతలు తగ్గించడం, ఆయా దేశాల ఉద్దేశాలను వివరించడం, సాధ్యమైనవాటిని తక్షణమే పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంట పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆ సమయంలో భారత్-పాక్ డీజీఎంవోలు హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు. కాల్పుల విరమణను ప్రస్తావించిన భారత్.. దాయాది దేశాన్ని హెచ్చరించినట్లు రక్షణశాఖ అప్పట్లో పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరయ్యింది. ప్రతిదాడులు చేసేందుకు దాయాది దేశం యత్నించినప్పటికీ.. భారత బలగాల దెబ్బకు తోకముడిచింది. చివరకు ఉద్రిక్తతలు తగ్గించాలని పాక్ కోరడంతో అందుకు భారత్ అంగీకరించగా.. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ వ్యవహారంలో సైన్యంలోని డీజీఎంవో స్థాయి అధికారులు కీలకంగా వ్యవహరించారు. పరిస్థితులు తీవ్ర రూపం దాల్చుతున్న వేళ వీరి మధ్య పరస్పర అవగాహనతో ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది. సైనిక కార్యకలాపాల పర్యవేక్షణ, సమన్వయం చేసుకోవడంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ లదే పాత్ర కీలకం. సైన్యంలో సీనియర్ అధికారి స్థాయిలో ఉండే వీరు సైనిక ఆపరేషన్లలో వ్యూహాత్మక, కార్యాచరణను అమలు చేస్తుంటారు. ఆర్మీ చీఫ్‌తో నేరుగా సంప్రదింపులు జరుపుతూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తుంటారు. ప్రత్యర్థులపై దాడులు, శత్రుమూకలను దీటుగా ఎదుర్కొనే సైనిక ఆపరేషన్లకు వ్యూహాలు రచిస్తుంటారు. బలగాలను సిద్ధం చేయడం, రంగంలోకి దించడం వంటి విధులతో పాటు శాంతి పరిరక్షణలోనూ కీలకంగా వ్యవహరిస్తారు. సంయుక్త ఆపరేషన్‌ల సమయంలో వివిధ విభాగాల అధిపతుల మధ్య సంధానకర్తగా ఉంటారు. అటు నిఘా వ్యవస్థలతోనూ సమన్వయం చేసుకుంటూ వ్యూహాలు రచిస్తారు.



# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

**మొదటిపేజీ తరువాయి..**

హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

# కాల్పుల విరమణపై అఖిలపక్షం



**మొదటిపేజీ తరువాయి..**

కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇకపోతే భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు- జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూ యుద్ధం దిశగా అడుగులు పడుతుండటంపై జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్‌ు డెమోక్రటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉపఖండంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు భారత్ మొదట చొరవ చూపించాలని, నాయకత్వ పాత్రను పోషించాలని అన్నారు. సాఫ్ట్ పవర్, శాంతికి కట్టుబడి ఉండటమే భారత్ నిజమైన శక్తి అని చాటిచెప్పేందుకు ఇదే తగిన తరుణమని పేర్కొన్నారు. భారత్, పాక్ మధ్య పరస్పర దాడులపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌కు ఫోన్ చేసి భారత్‌తో పెరిగిన ఉద్రికత్తలను తగ్గించుకోవాలని కోరిన నేపథ్యంలో మెహబూబా ముఫ్తీ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య ఉగ్రిత్తల విషయంలో ఒక దశదాటి జోక్యం చేసుకోలేమని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యానించారని, ఇప్పుడు మార్కో రూబియో సైతం పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌ను ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని కోరారని ముఫ్తీ తెలిపారు. నిలకడలేని అంతర్జాతీయ మద్దతు వైపు మొగ్గడానికి బదులు, ఉద్రిక్తతలు తొలగేందుకు భారత్ మొదటి అడుగు వేయాలని ఆమె సూచించారు.

## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

**మొదటిపేజీ తరువాయి..**

స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగ నున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు-ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు-ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు-ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.




### ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

మాస్కో,మే10(సాక్ష్యం): ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల పక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
జహీరాబాద్ బ్రాంచ్

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

శ్రీ గోరె నవాజ్ రెడ్డి తండ్రి ఇంద్రారెడ్డి, (రుణగ్రహీత) మరియు శ్రీ గోరె దత్తా రెడ్డి తండ్రి గోరె నవాజ్ రెడ్డి (గ్యారంటర్) నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జహీరాబాద్** బ్రాంచ్‌కు రావాల్సిన రూ.13,08,781 (రూపాయలు పదమూడు లక్షల ఎనిమిది వేల ఏడు వందల ఎనభై ఒకటి మాత్రమే 31.03.2021) + వడ్డీ + ఇతర వ్యయాలని రికవరీ చేయడానికి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జహీరాబాద్ బ్రాంచ్** అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని 30-05-2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** విక్రయించడం జరుగుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర రూ. 19,12,500/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 1,91,250/-

**రుణగ్రహీత: శ్రీ గోరె నవాజ్ రెడ్డి** S/o ఇంద్రారెడ్డి, ప్లాట్ నెం.51, వెంకట్రమణ నగర్ కాలనీ, అలీపూర్ జహీరాబాద్.,

**హామీదారు: శ్రీ గోరె దత్తా రెడ్డి** S/o గోరె నవాజ్‌రెడ్డి ప్లాట్ నెం.51, వెంకట్రమణ నగర్ కాలనీ, అలీపూర్, జహీరాబాద్

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:** సెక్యూరిటీ ఆస్తి 146.66 చదరపు గజాలు మరియు గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 543.75 చదరపు అడుగులతో కూడిన నివాస భవనం, ఎల్పీ నెం.17/17లోని సై.నెం.64/ఎ/3లోని హౌస్ నెం.19-18, ప్లాట్ నెం.51, వెంకటరమణ నగర్ కాలనీ, అల్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ (గతంలో), ప్రస్తుత జహీరాబాద్ మండలం & మునిసిపాలిటీ, సంగారెడ్డి జిల్లా వద్ద 1. శ్రీ గోరె నవాజ్ రెడ్డి & శ్రీ గోరె దత్తా రెడ్డికి అనుకూలంగా, సరిహద్దులు సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సైట్: ఉత్తరం: ప్లాట్ నెం.50 ఇల్లు , దక్షిణం: ప్లాట్ నెం.52లోని ఇల్లు, తూర్పు: ప్లాట్ నెం.53 & ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 20'-00' వెడల్పు గల రోడ్డు. డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం: ప్లాట్ నెం.50, దక్షిణం: ప్లాట్ నెం.52, తూర్పు: ప్లాట్ నెం.53 & ఓపెన్ ప్లేస్ పశ్చిమం: 20'-00' వెడల్పు గల రోడ్డు.

**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

**తేదీ: 10.05.2025** — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: జహీరాబాద్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
న్యూ టౌన్ కామారెడ్డి
చిరునామా- ఎన్టీవోస్ కాలనీ కామారెడ్డి-503111
Email: ubin0819891@unionbankofindia.bank

**స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో కలిపి చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్ యొక్క దిగువ సంతకందారు 17.02.2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు: **రుణగ్రహీత: శ్రీ. మద్దెల వెంకటేశం** తండ్రి మద్దెల రాములు, చిరునామా: ఇంటి నెం. 3-3-36, భారమంగళి, కామారెడ్డి -503111, జిల్లా కామారెడ్డి తెలంగాణ చిరునామా 2: H.NO 5 15 1 హనుమాన్ ఆలయానికి సమీపంలోని గుమాస్తా కాలనీ కామారెడ్డి, తెలంగాణ - 503111 మొబైల్: 9391192633., సహ-**రుణగ్రహీత: శ్రీ మద్దెల సంతోష్** తండ్రి వెంకటేశం, చిరునామా: ఇంటి నెం. 3-3-36, భారమంగళి, కామారెడ్డి - 503111, జిల్లా కామారెడ్డి తెలంగాణ, మొబైల్: 8106117470

నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి రూ.14,50,567.46 (రూపాయలు పద్నాలుగు లక్షలు యాభై వేల ఐదు వందల అరవై ఏడు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని నిబంధన 8తో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని మే 06, 2025న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/ హామీదారునికి మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్ యొక్క రూ. 14,50,567.46/- (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై వేల ఐదు వందల అరవై ఏడు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ + దానిపై ఏవైనా ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిదృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** ఓపెన్ ప్లాట్ నెం. 195లో నిర్మాణంలో ఉన్న కొత్త ఇల్లు సై. నెం. 519/1, 519/2, 519/3 & 522లో, GPLP నెం. 5/82-83 ప్రకారం, ఉత్తరం నుండి దక్షిణం వరకు: 30.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు: 60.0 అడుగులు మరియు దీని మొత్తం వైశాల్యం 1800 చదరపు అడుగులు (200 చదరపు గజాలు), 167.2 చదరపు మీటర్లకు సమానం, దీనిలో ప్లింత్ వైశాల్యం 1400 చదరపు అడుగులు, జతచేయబడిన రెడ్ లైన్డ్ మ్యాప్‌లో మరింత స్పష్టంగా చూపబడింది. గుమస్తా కాలనీ రామారెడ్డి రోడ్, అడ్లూర్ గ్రామం, కామారెడ్డి మండలం మరియు జిల్లా G.P అడ్లూర్ పరిధిలో, M.P. కామారెడ్డి, Z.P నిజామాబాద్, రిజి. ఉప-జిల్లా కామారెడ్డి, రిజి.-జిల్లా: నిజామాబాద్., సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నెం 194, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం 196, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఓపెన్ ప్లాట్ నెం 175

**తేదీ: 06.05.2025** — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కామారెడ్డి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్
చిరునామా - 11-1-151, మెదక్ రోడ్, సిద్దిపేట్, కాంటక్ట్ నం: 8919551105

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

శ్రీ పడకంటి అంజయ్య తండ్రి పడకంటి తిరుపతయ్య (రుణగ్రహీత) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్‌కు రావాల్సిన **రూ.23,92,494.81** (రూపాయలు ఇరవై మూడు లక్షలు తొంభై రెండు వేల నాలుగు వందల తొంభై నాలుగు ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ + ఇతర వ్యయాలని రికవరీ చేయడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని 30-05-2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** విక్రయించడం జరుగుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర రూ. 28,35,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,83,500/-

**రుణగ్రహీత: పడకంటి అంజయ్య S/0 పడకంటి , తిరుపతయ్య,** ఇం.నం. 6-1-63 పారపల్లి కాలనీ, సిద్దిపేట-502103

**ఆస్తి వివరణ-** సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, తెలంగాణ 502103లో మమ్మయమ్మ ఆలయం సమీపంలో, పారిపల్లి వీధిలో ఉన్న ఇంటి నం. 6-1-63 (పాతది) ఇం. నం. 6-1-69 (కొత్తది) కలిగిన శ్రీ పడకంటి అంజయ్యకు చెందిన 174.27 చదరపు గజాలు మరియు 562 అడుగుల BUA భూమి (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 1168/2010) ఆ ఇంటి ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. ఆస్తి సరిహద్దులు- ఉత్తరం: మంగళి పెంటయ్య మరియు బుక్క నాగయ్య ఇల్లు, దక్షిణం: కల్లెపు రాజయ్య ఇల్లు, తూర్పు: లేన్ మరియు రోడ్డు, పశ్చిమం: మంగళి బుచ్చయ్య ఇల్లు మరియు బహిరంగ స్థలం

**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

**తేదీ: 09.05.2025** — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)
భీర్కూర్ బ్రాంచ్
చిరునామా- At&Po భీర్కూర్, బాన్సువాడ తాలూక్
Email-ubin0807389@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

శ్రీ షేక్ ఇస్మాయిల్ తండ్రి షేక్ హిమామ్ (దరఖాస్తుదారు) మరియు శ్రీ సయీద్ ముక్తార్ తండ్రి సయీద్ మొహమ్మద్ (సహ-దరఖాస్తుదారు) నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీర్కూర్** బ్రాంచ్‌కు రావాల్సిన రూ.11,31,072.55 (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఒక వేల డెబ్బై రెండు మరియు యాభై ఐదు పైసలు మాత్రమే) 08-01-2024 వరకు ఛార్జ్ చేసిన వడ్డీ + వడ్డీ + ఇతర వ్యయాలని రికవరీ చేయడానికి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీర్కూర్ బ్రాంచ్** అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని 30-05-2025న **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** విక్రయించడం జరుగుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర రూ. 6,80,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 68,000/-

**దరఖాస్తుదారు: శ్రీ షేక్ ఇస్మాయిల్ S/0 షేక్ హిమామ్** ఇంటి నం. 2-43 గ్రామం భిర్కూర్ మండల్ భిర్కూర్

**సహ దరఖాస్తుదారు: శ్రీ సయీద్ ముఖ్తార్ S/0 సయీద్ మొహమ్మద్** 11-9/78, 1, ఇందిరా కాలనీ, భిర్కూర్

ఈక్విటబుల్ మార్ట్‌గేజ్డ్ ప్రాపర్టీ- సర్వే నం. 520లో ఓపెన్ ప్లాట్ నెం. 174లో 150.00 చదరపు గజాల విస్తీర్ణం, బోధన్ గ్రామం మరియు మండలానికి చెందిన దౌత్యల్ తర్ఫా శివార్ వద్ద, వార్డ్ నంబర్ 01, బోధన్ టౌన్ మరియు మునిసిపాలిటీ, నిజామాబాద్ జిల్లా, జాయింట్ సబ్-రిజిస్ట్రార్-VII: బోధన్ మరియు జిల్లా రిజిస్ట్రార్: నిజామాబాద్. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 175, పశ్చిమం: ప్లాట్ నెం. 173, ఉత్తరం: 20' అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 171

**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

**తేదీ: 09.05.2025** — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: భీర్కూర్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్–పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు–చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం.



పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్థానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో పెట్టుకుని తూర్పు పాకిస్థాన్ గా ఉన్న బంగ్లాదేశ్ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడూ అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్థాన్ రూపంలో తిరుగుబాటు– ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్థాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్థాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు

### తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్

గౌహతి,మే10(సాక్ష్యం): పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందించారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత ÷ూడ 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదించడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది. ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.
కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు– వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు. కానీ, భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉ ఒదన్నారు. మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఓటింగ్‌లో పాల్గొని వ్యతిరేకంగా ఓటు– వేస్తే బలమైన సందేశం వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్, పవన్ ఖేరాలకు కౌంటర్ ఇచ్చారు. వీరు పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి బెయిలౌట్‌పై ప్రచారంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. తప్పుడు సమాచారంతో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

మొదటిపేజీ తరువాయి..

జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఒవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం



చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు.
ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

# పాక్‌కు దెబ్బమీద దెబ్బ

### రహిమ్యార్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసిన భారత్ స్వతంత్ర దేశంగా ప్రకటించకన్న బలూచీ వరుస దెబ్బలకు తోడు ఆర్థికంగా కుదేలు

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): యుద్ధం వల్ల పాకిస్తాన్‌కు తేరుకోలేని దెబ్బ తగులుతోంది. పాక్ ఆర్థికంగా కోలుకోవడానికి ఇంకో వందఏళ్లు పడుతుందని అంటున్నారు. అసలుకే ఆర్థికంగా చితికి పోయిన పాక్ ఈ యుద్ధంతో భారీగా నష్టపోయింది. ఇంకా నష్టపోతుంది కూడా. భారత్ ఎంతో తెలివిగా పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తోంది. ఏయిర్‌బేస్‌లను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తోంది. తాజాగా, దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన రహిమ్యార్ ఏయిర్‌బేస్‌ను భారత్ ధ్వంసం చేసింది. ఈ ఏయిర్‌బేస్ రాజస్తాన్ సరిహద్దు ప్రాంతానికి అతి దగ్గరలో ఉంది. మిలటరీ కార్యకలాపాలతో పాటు సివిల్ ఏవియేషన్‌కు కూడా పాక్ దీన్ని వాడుతోంది. చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఏయిర్‌బేస్, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టును భారత్ ధ్వంసం చేసింది. భారత్‌పై దాడి చేసి నష్టాన్నికలిగించామని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్న పాక్, తమ దేవంలో జరుగుతున్న నష్టాన్ని కప్పి పు÷–చుకుంటోంది. మరోవైపు స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపిలు ప్రధాని షెహబాజ్‌ను తిట్టి పోస్తున్నారు. మరోవైపు బలూచీ ఆందోళనలు, దాడులు పాక్‌ను ఊపిరిపీల్చుకోకుండా చేస్తున్నాకు. భారత్‌తో యుద్ధానికి దిగిన పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ పక్కలో బల్లెంలా మారింది. బలూచిస్థాన్‌ను స్వతంత్య్ర దేశంగా ప్రకటించుకునే దిశగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్ఏ), ఇతర వేర్పాటువాద గ్రూప్‌లు అడుగులు వేస్తున్నాయి. తాము స్వాతంత్ర్యం





పొందామని బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. బలూచిస్థాన్‌లో వరుస దాడులతో పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారత్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి చేసేందుకు పాక్ సైన్యం ప్రణాళికలు రచిస్తుంటే.. బలూచిస్థాన్‌లో కీలక ప్రాంతాలపై బీఎల్ఏ పట్టు– సాధిస్తున్నది. బాంబుదాడులు, బుల్లెట్లతో విరుచుకుపడుతూ అక్కడ గస్తీ కాస్తున్న పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తంగా ఇటు– తూర్పు ప్రాంతమైన భారత్ నుంచి, అటు– పశ్చిమ ప్రాంతమైన బలూచిస్థాన్ నుంచి జరుగుతున్న దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక సంపత్తి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలను బేరీజు వేస్తే.. అతి త్వరలో పాకిస్థాన్ రెండు ముక్కలు కావొచ్చని, బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. బలూచిస్థాన్‌లో బీఎల్ఏ, రెబల్స్ గ్రూప్స్ కలిసి కొంత కాలంగా పాక్ సైన్యంపై, ప్రభుత్వ ఆస్తులపై వరుసగా దాడులు చేస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో బీఎల్ఏ, రెబల్స్ దాడులు చేసినట్టు– అక్కడి మీడియా సంస్థలు తెలిపాయి. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గురువారం నాలుగు చోట్ల దాడులు జరిగినట్టు– స్థానిక రేడియో జుంబేష్ ఇంగ్లిష్ తెలిపింది. క్వెట్టా వ్యాప్తంగా పేలుళ్లు, తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించినట్టు– వెల్లడించింది. మేం క్వెట్టాతోపాటు– బలూచిస్థాన్ వ్యాప్తంగా అనేక సైనిక పోస్టులపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నాం అని బీఎల్ఏ తెలిపింది. కెచ్, మస్టంగ్, కచి ప్రాంతాల్లో పాక్ సైన్యంపై ఆరు దాడులు చేసినట్టు– వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలను వేర్పాటు–వాదులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బీఎల్ఏ అధికార ప్రతినిధి జియాంద్ బలూచ్ తెలిపిన వివరాల మేరకు బలూచిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. దీని ప్రకారం..
బలూచిస్థాన్‌కు కెచ్ జిల్లాలోని దస్తక్ ప్రాంతంలో బీఎల్ఏ రిమోట్ కంట్రోల్ ఐఈడీని పేల్చడంతో బాంబు డిస్పోజబుల్ స్కాడ్‌కు చెందిన ఒక సైనికుడు అక్కడికక్కడే మరణించాడు. అదే జిల్లాలోని కెట్గాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌పై దాడిచేసి పలువురు సైనికులను హతమార్చారు. జమురాన్ షా డ్యామ్ ప్రాంతంలో ఐఈడీతో పాక్ ఆర్మీ వాహనాలను ధ్వంసం చేశారు. 'బలూచ్ వీరులు ఇప్పుడు నేరుగా పాక్ సైన్యంతో వీధుల్లో పోరాడుతున్నారు. ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. మాకు వైమానిక దళ మద్ధతు అవసరం' అని వేర్పాటు–వాదులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు, వేర్పాటు– వాదులు పాకిస్థాన్ జెండాలను తొలగించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేశారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని వేర్పాటు–వాదులు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత ఏర్పాట్లకు, అధికారిక పత్రాల తయారీ, పౌరులకు గుర్తింపు కార్డుల జారీకి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. ఐక్యరాజ్యసమితి శాంతి దళాన్ని తమ ప్రాంతానికి పంపాలని, పాకిస్థాన్ సైన్యం ఆయుధాలను ఇక్కడే వదిలేసి వైదొలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. బలూచిస్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసి, క్యాబినెట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే దేశ అవతరణ వేడుకలు నిర్వహిస్తామని, దీనికి మిత్ర దేశాలను ఆహ్వానిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వంలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలూచిస్థాన్ ప్రజలు పాక్ జెండాలను తొలగించి, సొంత జెండాలను ఎగురవేయడం మొదలు పెట్టారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌లోని తమ దౌత్య కార్యాలయాలను బలూచిస్థాన్‌కు తరలించాల్సిన సమయం వచ్చింది. పాకిస్థాన్‌కు వీడ్కోలు.. బలూచిస్థాన్‌కు స్వాగతం' అని బలూచ్ రచయిత మిర్ యార్ బలూచ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# పాక్ బరితెగింపు

మొదటిపేజీ తరువాయి..

సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం జరుపుతున్న కాల్పుల్లో మరో పోలీసు అధికారి మరణించారు. బీఎస్ఎఫ్ సబ్ ఇన్స్ పెక్టర్ ఇంతియాజ్ దేశం కోసం ప్రాణాలర్పించారు. రెండు నగరాల్లో బ్లాకౌట్ చేశారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను భారత్ యాక్టివ్ గానే ఉ ంచింది. దీంతో డ్రోన్లను ఎక్కడిక్కడ కూల్చేస్తున్నారు. కానీ మోర్టార్లతో జరుపుతున్న కాల్పులు మాత్రం ఆపడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడానికి పాకిస్తాన్ బాధ్యత వహించాలని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శనివారం డిమాండ్ చేశారు. "గత కొన్ని రోజులుగా జరుగుతున్న సైనిక చర్యను ఆపడానికి భారతదేశం, పాకిస్తాన్ %ణ+మీ%ల మధ్య ఈ సాయంత్రం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే అవగాహనను పాకిస్తాన్ ఉల్లంఘించింది. భారత సైన్యం ఈ చర్యలపై ప్రతీకారం తీర్చుకుంటోంది. ఎదుర్కొంటోంది. ఈ చొరబాటు చాలా ఖండించదగినది. దీనికి పాకిస్తాన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ ఈ పరిస్థితిని



సరిగ్గా అర్థం చేసుకుని, ఈ చొరబాటును ఆపడానికి వెంటనే తగిన చర్య తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం అని ఆయన అన్నారు. మిస్రీ ఇంకా ఏమన్నారంటే, "ఈ ఉ ల్లంఘనలను పరిష్కరించడానికి, పరిస్థితిని బాధ్యతతో నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్‌ను కోరుతున్నాము. పరిస్థితిపై సాయుధ దళాలు గట్టి నిఘా పెట్టాయి. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంట సరిహద్దు ఉల్లంఘనలు పునరావృతం అయితే గట్టిగానే స్పందించాలని సూచనలు ఇచ్చాం. "కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, మధ్యాహ్నం ప్రారంభంలో కుదిరిన ద్వైపాక్షిక అవగాహనను పాకిస్తాన్ ఉల్లంఘించింది. భూమి, గాలి, సముద్రంలో అన్ని కాల్పులు, సైనిక కార్యకలాపాలు నిలిపివేయాలని నిర్ణయించారు కానీ వాటిని తుంగలోతొక్కింది. జమ్మూ–కశ్మీర్‌లో డ్రోన్లు కనిపించాయని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. 'శ్రీనగర్ అంతటా పేలుళ్లు వినిపించాయని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ ప్రకటన ఉన్నప్పటికీ శనివారం జమ్మూ కశ్మీర్ అంతటా వివిధ ప్రదేశాల్లో డ్రోన్లు కనిపించాయని నివేదికలు అందాయి. సాయుధ దళాలు వేగంగా స్పందించి, వైమానిక రక్షణ యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసి, డ్రోన్‌లను కూల్చివేసాయి. శ్రీనగర్‌లో, బట్వారా ప్రాంతం సమీపంలో – ఒక ఆర్మీ స్థావరానికి దగ్గరగా – తిరుగుతున్న ఒక డ్రోన్‌ను భద్రతా దళాలు కూల్చివేసాయి, ఆ తర్వాత వరుస పేలుళ్లు నగరాన్ని షేక్ చేశాయి. 15 నిమిషాల వ్యవధిలో పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. రాత్రి 8.20 గంటల ప్రాంతంలో ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా పట్టణంపై ఒక డ్రోన్ గుర్తించారు. యాంటీ–డ్రోన్ వ్యవస్థ ద్వారా దానిని నియంత్రించారు. సైనిక స్థావరం సమీపంలోని అనంతనాగ్ హై గ్రౌండ్‌లో మరో డ్రోన్‌ను కూల్చివేసారు. అనంతనాగ్ జిల్లాలోని వెరినాగ్‌తో పాటు బండిపోరా, సఫాపోరా నుంచి మరో డ్రోన్ కనిపించిందని తెలిసింది. కొనసాగుతున్న పరిణామాల మధ్య, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కాల్పుల విరమణ ఉల్లంఘనపై ఆందోళనల వ్యక్తం చేశారు. సోషల్ మీడియోలో ఓ పోస్టు పెట్టారు. "కాల్పు విరమణకు ఇప్పుడే ఏమైంది? శ్రీనగర్ అంతటా పేలుళ్లు వినిపించాయి!!" అని ఆయన రాసుకొచ్చారు.

## అందాలోటీలపై అక్కసు ఎందుకో?

### రాష్ట్రప్రతిష్టను దెబ్బతీస్తున్న కవిత
### భువనగిరి ఎంపి చామలవిమర్శలు



హైదరాబాద్,మే10(సాక్ష్యం): రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్రం చాలా సేఫెస్ట్ ప్లేస్ అని, తెలంగాణలో పెట్టు–బడులు పె–÷–టటొ–చ్చని, తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్ చేయాలన్న ఉ ద్దేశ్యంతోనే నాలుగు నెలల క్రితం తెలంగాణను ఈ ఈవెంట్ కోసం ఎంపిక చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టు–కున్నారన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటె–డ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని ఈ ఈవెంట్‌ను పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తుందని, వాళ్లు పోటీ–లు నిర్వహించాలని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ ఫోన్ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీ–స్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొంటు–న్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వాళ్లతో పాటు–వాళ్ల కుటు–ంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని ఆయన చెప్పారు. వీళ్లతో పాటు– ఈవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలా మంది ఇక్కడే ఉన్నారని, వాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయం చేయాలన్న దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపి చామల ఎమ్మెల్సీ కవితకు ఆయన సూచించారు.

## సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

హైదరాబాద్,మే10(సాక్ష్యం): భారత్ – పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు– చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు.

# సంతృప్తికి మార్గం

''ఎవరైతే మనఃప్రసన్నతను పొందుతారో... తక్షణం వారి దుఃఖాలన్నీ నశిస్తాయి. ప్రసన్నచిత్తుడైన యోగి బుద్ధి ఇతర విషయాలన్నిటి నుంచి వైదొలగి, పరమాత్మ పట్ల మాత్రమే పూర్తిగా స్థిరపడుతుంది'' అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. మన కోరికలన్నీ తీరిన తరువాత... మనం సంతుష్టి చెంది, సుఖాన్ని పొందుతామనీ, దుఃఖాన్ని దూరం చేసుకుంటామనీ భావిస్తూ ఉంటాం. కానీ మొదట సంతుష్టి చెందాలనీ, ఆ తరువాత మిగిలినవన్నీ వాటంతట అవే అనుసరిస్తాయనీ శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు.ఉదాహరణకు మనకు జ్వరం, శరీర అవయవాల్లో నొప్పులు తదితర లక్షణాలు ఉంటే... మనం ఆరోగ్యంగా లేమని నిర్ధారించుకుంటాం. ఈ లక్షణాల మూలాలకు చికిత్స చేయకుండా వాటిని అణచివెయ్యడం వల్ల ఆరోగ్యం కుదుటపడదు. పోషకాహారం, మంచి నిద్ర, వ్యాయామం లాంటివి మనకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అదే విధంగా అసంతృప్తికి కారణమైన భయం, క్రోధం, ద్వేషం లాంటివి మనలో సంతృప్తి లేకపోవడాన్ని సూచిస్తాయి. వాటిని కృత్రిమంగా అణచివేయడం వల్ల మనకు సంతృప్తి లభించదు. క్రోధాన్ని, ద్వేషాన్ని అణచివేసి, సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రదర్శించడానికి అనేక శీఘ్ర పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతకాలంలో కూడా అవి ఆచరణలో ఉన్నాయి. కానీ ఈ లక్షణాల్ని అణచివేస్తే...

కొంతసేపటి తరువాత మరింత శక్తితో తిరిగి వస్తాయి. ఉదాహరణకు మన బాస్ మీద అణచిపెట్టుకున్న కోపం తరచుగా కింది ఉద్యోగులు లేదా కుటుంబ సభ్యుల మీద వ్యక్తమవుతుంది. ఈ ప్రపంచం తాలూకు ద్వంద్వ స్వభావం గురించి తెలుసుకోవడం, కర్మ ఫలం ఆశించకుండా కర్మను ఆచరించాలనే అవగాహన, త్రిగుణాలే మన కర్మలకు, ఆలోచనలకు భావాలకు అసలైన కర్తలనీ, మనం కేవలం సాక్షులం మాత్రమేననీ గుర్తించడం... ఇదీ సంతృప్తికి మార్గం.మన నిజ స్వరూపమైన అంతరాత్మ ఎల్లప్పుడూ సంతుష్టిగా ఉంటుంది. తాడు, పాము ఉదాహరణలో... తాడులో పాముని చూసినట్టు మనలో వ్యక్తమయ్యే దానితో మనల్ని జత చేసుకొని, అసంతృప్తికి లోనవుతాం. ఈ దుఃఖం నుంచి విముక్తి పొందాడానికి శ్రీకృష్ణుడు మనల్ని 'ఆత్మవాన్', 'ఆత్మారామన్'... అంటే ఆత్మతో తాదాత్మ్యం చెందాలని సూచిస్తున్నాడు. ఇది దుఃఖాల అణచివేత కాదు. వాటిని సాక్షిగా చూస్తూ ఉండే సామర్థ్యాన్ని సంపాదించుకోవడం.







# కుండలినీ శక్తి నిజంగానే ఉందా?

**జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే... వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం'జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే...**

వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం' అంటారని అర్థం. అయితే 'చిత్తం అంటే ఏమిటి?' అనే ప్రశ్నకు పతంజలి యోగసూత్రాల్లో మనకు జవాబు దొరకదు. 'నేను ఎవరిని?', 'ఈ ప్రపంచం ఏమిటి?' అనే రెండు మౌలికమైన ప్రశ్నలు అర్థం కావాలంటే... చైతన్యం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కాబట్టి చిత్తం లేదా చైతన్యం ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్రాలలో అతి ముఖ్యమైన విషయం. మన అనుభవాలన్నిటికీ ఇదే రంగస్థలం. పాయసంలో రుచిని, గులాబీలో పరిమళాన్ని, వేణునాదంలో మాధుర్యాన్ని, ఉదయిస్తున్న సూర్యుడిలో రంగులను జ్ఞానేంద్రియాలు గ్రహిస్తున్నప్పటికీ... అవి అనుభవం అయ్యేది చైతన్యంలోనే. మన సంకల్పాలకు, ఆలోచనలకు, రాగద్వేషాలకు, సుఖదుఖాలకు, వినయం, మదం లాంటి గుణాలకు చైతన్యమే వేదిక. దీని పర్యాయ పదాలైన 'మనసు, బుద్ధి, చిత్తం, హృదయం' లాంటివి మన మాటల్లో తరచు దొర్లుతూ ఉంటాయి.

### అది కేవలం ఒక మిష

ఆధ్యాత్మిక సాధన అంతా చైతన్యపరమైనదే. మనిషి చైతన్యంలో కుండలినీ అనే అనంతమైన శక్తి ఒకటి ఉంటుంది, దాన్ని సాధన ద్వారా మేల్కొల్పవచ్చునని మన సంప్రదాయం చెబుతోంది. ''కుండలినీ శక్తి నిజంగానే ఉంటుందా?...'' కృష్ణమూర్తితో జరిపిన సంభాషణల్లో పుపుల్ జయకర్ లాటి మేధావులు ఈ ప్రశ్న వేశారు. ''అవును, చైతన్యంలో అనంతమైన, నిత్యనూతనమైన, అక్షయమైన శక్తి ఒకటి ఉంటుంది'' అనేది కృష్ణమూర్తి జవాబు. ''అయితే



మనకు అనంతమైన ఈ చైతన్యంలో ఒక చిన్న భాగం మాత్రమే అందుబాటులో ఉంటుంది. 'నేను' అనే అహంభావం, అది సృష్టించిన 'నేను-నువ్వు' అనే విభజన (అంటే ద్వైతం), ఆ 'నేను' చుట్టూ పేరుకున్న కుహనా మనుగడ... ఇవన్నీ చైతన్యాన్ని ఆవరిస్తాయి. అందువల్ల మనకు మన చైతన్యం సంపూర్ణంగా అందుబాటులో ఉండదు. చైతన్యాన్ని శుభ్రపరిస్తే ఈ శక్తి మేలుకొనే అవకాశం ఉంటుంది. సంప్రదాయం చెప్పే సాధన అందుకు పనికిరాదు'' అంటారు కృష్ణమూర్తి. అబద్ధాలు, అవినీతి, అసూయ లాంటి వాటితో నిండిన జీవితాన్ని గడుపుతూ కుండలినీ శక్తిని మేల్కొల్పాలనే ఉద్దేశం హాస్యాస్పదం, కేవలం ఆధ్యాత్మిక వ్యాపారానికి ఒక మిష. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం ఒక్కటే ఈ శక్తిని మేలుకొలుపగలిగే మార్గం. అంటే దానిలో ఎలాటి ఆలోచనలకు, జ్ఞాపకాలకు... అంటే గతంతో ముడిపడిన అనుభవాలకు, సంకల్పాలకు, మంత్రాలకు, ఉపదేశాలకు, జపాలకు (ఇవన్నీ ఆలోచనల ప్రతిరూపాలే)... చివరకు 'కుండలినీ శక్తిని మేలుకొలపాలి' అనే ఆలోచనకు కూడా తావు లేకుండా చూడాలి.

### నిరంతర ప్రక్రియ

చైతన్యాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియను 'ధ్యానం' (మెడిటేషన్) అంటారు కృష్ణమూర్తి. ఈ ధ్యానం పక్షమో, మాసమో, ఆరునెలలో చేసే పునశ్చరణ కాదు. ఇది 24 గంటలూ నిర్విరామంగా, అత్యంతమైన అప్రమత్తతతో జరిగే మానసిక ప్రక్రియ. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం వరకే మన ప్రయత్నం పరిమితమై ఉంటుంది. కుండలినీ శక్తి తాలూకు జాగృతి మన చేతిలో ఉండదు. ఇంటిని శుభ్రం చేసి కిటికీలు, తలుపులు తెరిస్తే గాలి లోపలికి వచ్చే అవకాశం ఉంటుంది. గాలిని మనం నిర్బంధించలేం. కుండలినీ శక్తి కూడా అంతే.

# వ్యాసుల తరువాత దాసులే...

**మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... అద్భుతమైన సంగీతం, సరళమైన సాహిత్యం, ఆధ్యాత్మిక జ్ఞానాల అపూర్వ సంగమం. భౌతికమైన సంపదలకన్నా భక్తి తత్పరత, జ్ఞానం గొప్పవని బోధించిన ఆయన జననం... దైవ సంకల్పం.**

భగవంతుడి ఆజ్ఞ మేరకు... నారదుడు తాను రచించిన భక్తి సూత్రాలను ఆచరణలోకి తేవడానికి.... శ్రీనివాసనాయకుడుగా ఈ భూమి మీద అవతరించాడు. ధన సంపాదనే ధ్యేయంగా, లోభిత్వంతో... నవకోటి నారాయణుడిగా కోట్లకు పడగలెత్తిన శ్రీనివాస నాయకుడు.... ఒక చిన్న ఘటనతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలే అసలైన సిరిసంపదలని సమాజానికి తెలియజేసే పురందరదాసుగా మారాడు. జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి... స్వయంగా బ్రాహ్మణ రూపంలో వచ్చినా, ఆయనను సామాన్య యాచకుడిగా భావించి, ఆరు నెలలపాటు వాకిలిలో నిలబెట్టాడు శ్రీనివాసనాయకుడు. ఆ తరువాత తన తప్పును తెలుసుకొని, విరక్త శిఖామణిగా మారాడు. శ్రీవ్యాసరాయల నుంచి సకల శాస్త్రార్థ ఉపదేశాలను పొందాడు, భక్తితో పాడి శ్రీకృష్ణునితో నాట్యం చేయించాడు.

### ఎవరి భాగ్యం గొప్పది?

కర్ణాటక శాస్త్రీయ సంగీత పితామహుడు అనిపించుకున్న పురందరదాసుకు, విజయనగర సామ్రాజ్యానికి ఎనలేని అనుబంధం. ఆయన కాలంలో శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తిగా పాలన సాగించేవాడు. తన రాజ్యంలో పేరుమోసిన వ్యాపారి ఒకరు... రాత్రికి రాత్రి సర్వస్వాన్ని దానం చేసి, హరిదాసుగా మారాడనీ, ఎన్నో దివ్యమైన తత్త్వాలు ఉపదేశిస్తున్నాడని, మహిమాన్వితుడని రాయలు విన్నాడు. ఆయనను స్వయంగా చూడాలని వ్యాసరాయల మఠానికి వచ్చాడు. వ్యాసరాయలు... పురందర, కనకదాసులతో భజనలో ఉన్నారు. రాయలు దేవాలయ మండపంలో కూర్చున్నాడు. పూజలో, భజనలో లీనమై, భావసమాధిలో మునిగిపోయిన వారు అతని రాకను గమనించలేదు. ఆ తాదాత్మ్యత నుంచి బయటకు వచ్చిన తరువాత... రాయలను కుశల ప్రశ్నలు వేశారు. తన సుకృతం వల్ల యతులను, హరిదాసులను చూసే భాగ్యం కలిగిందని, పురందరదాసు వృత్తాంతం విని వచ్చానని రాయలు తెలిపాడు. తరువాత పురందరదాసును తనతోపాటు ఏకాంతానికి తీసుకువెళ్ళి, ఆయన అనుభవాలన్నీ విన్న రాయలు భక్తితో, ఆనందంతో పరవశుడయ్యాడు. అప్పుడు పురందరదాసు వైరాగ్యాన్ని వినోదంతో మిశ్రమం చేసి... 'నిమ్మ భాగ్య దొడ్డదో, నమ్మ భాగ్య దొడ్డదో?' (మీ భాగ్యం గొప్పదా? మా భాగ్యం గొప్పదా?) అంటూ భగవన్నామ సంకీర్తన చేశాడు.





''రాజ్య సంపదకు చోరులు, శత్రువుల భయం ఉంటుందేమో కానీ... మా రామ నామ సంపదకు ఎలాంటి భయం లేదు. ధాన్యం, బెల్లం, నెయ్యి లాంటి సరుకులు చెడిపోతాయేమోననే చింత ఉండవచ్చు, 'హరినామామృతం' అనే సరుకు విషయంలో ఏ చింతా ఉండదు. మీ భాగ్యం లక్ష్మీదేవి అయితే... మా భాగ్యం నారాయణుడు. మన అందరి బాగ్యం పురందర విఠలుడు'' అని పాడాడు. రాయలు పరమానందం చెంది... పురందరదాసును సత్కరించాడు. రాయలు ఇచ్చిన ఆభరణాలను, వస్త్రాలను, కానుకలను పేదలకు పురందరదాసు దానం ఇచ్చాడు. ఇది తెలుసుకున్న శ్రీకృష్ణదేవదాయలు బాధ పడగా... ''కృష్ణరాయా! వాటిని నేను అలంకరించుకుంటే హరికి ప్రీతిపాత్రం కాదు. అందుకే వాటిని ఆ హరికే సమర్పించాను'' అని వివరించాడు. దీనితో రాయలుకు పురందరదాసు మీద గౌరవం మరింత పెరిగింది.

### అంతటా నెలకొన్న దేవుడొక్కడే...

'మానవ జన్మ దొడ్డదో' అనే కృతిలో మానవజన్మ విశిష్టతను అందరూ తెలుసుకోవాలనీ, దాన్ని వృథా చేసుకోవద్దనీ పురందరదాసు హెచ్చరిస్తారు. ఆయన కీర్తనలలో వైవిధ్యం ఊహాతీతం. భక్తి, విరక్తి, లాలిపాటలు, దేవతా/ క్షేత్ర వర్ణన, వ్యాపారం, సామాజిక బాధ్యత, విమర్శ... ఇలా అన్ని అంశాల గురించీ ఆయన కీర్తనలు ఉంటాయి. ఒకసారి కొంతమంది ముస్లిం యువకులు ఆయనను ఉరుసుకు ఆహ్వానించి దేవునిమీద పాట పాడమని కోరినప్పుడు... అంతటా నెలకొని ఉన్న దేవుడు ఒకడే అంటూ 'ఖ్లాహుస్సేన్ బాహుస్సేన్ ' అనే కీర్తనలో దశావతార స్తుతి చేసి, అక్కడ ఉన్న ముస్లింల మనసును గెలిచారు. పరమత సహనం ఆవశ్యకతను తెలియజేశారు. పురందరదాసు రచించిన కృతుల గొప్పదనం ఎంతటిదంటే 'వ్యాసుల (వ్యాసభగవానులు) తరువాత దాసులే' అని ఆయన ప్రసిద్ధి చెందారు. వ్యాసరాయలవారు... శ్రీమధ్వాచార్యుల సర్వమూల గ్రంథాలతోపాటు... పురందరదాసు కృతులను వ్యాసపీఠం మీద ఉంచి... రెండిటికీ సమానమైన గౌరవం ఇచ్చేవారు.ఆయన సాహిత్య ఔన్నత్యానికి ఇది నిదర్శనం.

### కర్ణాటక సంగీతానికి పునాది

సాక్షాత్తూ నారదుడే పురందరదాసు అయినందున ఆయన సంగీత స్థాయి అనుపమానంగా ఉంటుంది. ఆ కాలంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందే విద్యార్థులకు వ్యవస్థీకృతమైన పద్ధతి ఉండేది కాదు. పదిహేనవ మేళకర్త రాగమైన మాయామాళవగౌళ రాగాన్ని... ఆదిరాగంగా చేసుకొని, సంగీత శిక్షణ కోసం దాన్ని సిద్ధపరిచారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా... మలహరి రాగంలో పిళ్ళారి గీతాలు రచించారు. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి భద్రమైన పునాది వేసి, దాని మీద సుస్థిరమైన కట్టడాన్ని పురందరదాసు నిర్మించారు. ప్రతి సంవత్సరం పుష్య మాస అమావాస్యనాడు వచ్చే వారి పుణ్యతిథిని సద్భక్తులందరూ అత్యంత వైభవంగా జరుపుకొని పునీతులవుతారు. దాసశ్రేష్ఠుడైన పురందరదాసు నామస్మరణతో అభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం.

## ఉద్రిక్తతలకు తోడు నీటికటకట

### ఎయూ హాస్టళ్ల తాత్కాలిక మూసివేత

విశాఖపట్టణం,మే10(సాక్ష్యం): భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఓవైపు పాకిస్తాన్.. జనావాసాలను టార్గెట్ చేస్తూ కాల్పులు జరుపుతోంది.. మరోవైపు డ్రోన్లతో భారత్‌పై దాడి చేస్తుండగా.. డ్రోన్లను కూల్చివేస్తూనే.. పాక్ కాల్పులను తిప్పికొడుతోంది భారత్.. ఇంకోవైపు.. పాకిస్తాన్‌పై విరుచుకుపడుతోంది.. అయితే, ఈ పరిస్థితుల నేపథ్యంలో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో శనివారం నుంచి హాస్టళ్లను వర్సిటీ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భారత్-పాక్ యుద్ధం కారణంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పరీక్షలు ముగిసిన వారు వెంటనే ఇళ్లకు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. భద్రతా కారణాలతో పాటు నీటి ఎద్దడి, వార్షిక మరమ్మత్తుల కోసం కూడా హాస్టళ్లు మూసివేస్తున్నట్టు ఆంధ్రా యూనివర్సిటీ- రిజిస్ట్రార్ ప్రకటించారు.

---------------

## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన

అమరావతి,మే10(సాక్ష్యం): దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

-----

## దేశభద్రత కోసం తీసుకునే నిర్ణయానికి కట్టుబడిఉంటాం

### కాల్పుల విరమణను స్వాగతించిన సిఎం చంద్రబాబు

అమరావతి,మే10(సాక్ష్యం): భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్రిక్తతల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో సంతాపం వ్యక్తం చేశారు. దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతు తెలపాలని.. దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం. దేశ రక్షణ కోసం జరిగిన వీరోచిత పోరాటంలో అగ్నివీర్ మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ.. ఎవరు మనపైకి వచ్చినా ఉపేక్షించేది లేదు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయభేదాలు ఉన్నా.. దేశ సమగ్రత విషయంలో అందరం ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం. మత విద్వేషాలు లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని చంద్రబాబు అన్నారు.

-----

## గ్రానైట్ పలకల లారీ బోల్తా: ముగ్గురు మృతి

గుంటూరు,మే10(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి ప్రభుదాస్(37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేం(26)గా గుర్తించారు. మార్టూరు నంపచి గుంటూరుకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది.

-----

## ఫేక్ ప్రచారం మానుకుంటే మంచిది

### జగన్ విమర్శలపై మండిపడ్డ లోకేశ్



అమరావతి,మే10(సాక్ష్యం): ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. వైసీపీకి మంత్రి గట్టిగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టు-కున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూత నందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు-, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీ-రియల్ అందజేశానని చెప్పుకొచ్చారు. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20న ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటి వరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్ తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది -ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటి వరకూ 3508 మందికి శిక్షణ పూర్ తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు- మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టు-కోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం. ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

# అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన పాక్

- **జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు**
- **రెండురోజులుగా రెచ్చొగొట్టేలా పాక్ చర్యలు**
- **భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది**
- **నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్**
- **మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ**

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): పాకిస్తాన్ అబద్దాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పికొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో మిస్త్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది. భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ఎస్-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది.



కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం.పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

# తప్పుడు వార్తలతో పాక్ హల్‌చల్

## ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న భారత్
## తప్పుడు ప్రచారాలకు చైనా సైదోడు

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్‌తో పాకిస్తాన్ విలవిలలాడిపోతోంది. ఏం చేయాలో, ఎలా దెబ్బకొట్టాలో తెలీక.. చివరకు తప్పుడు ప్రచారానికి తెర తీస్తోంది. దీనికి తన మిత్ర దేశమైన చైనా సపోర్టు కూడా తీసుకుంది. సాధారణ ప్రజలపై తాము దాడులు చేయడం లేదని పాకిస్థాన్ బుకాయింపులను భారత ఆర్మీ తిప్పికొట్టింది. జమ్ములోని నివాస ప్రాంతాలు, ఆలయాలపై పాక్ నిరంతరం దాడులకు తెగబడుతోందని కేంద్రం పేర్కొంది. అందుకు సాక్ష్యంగా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. జమ్మూకశ్మీర్‌లోని శంభూ దేవాలయం ధ్వంసమైనట్లు రక్షణ శాఖ ఫొటోలు, వీడియోను విడుదల చేసింది. రాత్రంతా డ్రోన్లతో దాడులు చేస్తూనే ఉందని.. భారత ఆర్మీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు- పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు సాయుధ బలగాలు కృతనిశ్చయంతో సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. పశ్చిమ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగుతున్నది. దాయాది పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతున్నది. సరిహద్దు వెంట కవ్వింపు చర్యలకు దిగుతూ.. దాడులు చేస్తున్నది. శనివారం ఉదయం కూడా డ్రోన్ అటాక్ జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకు.. పాక్‌కు చెందిన డ్రోన్లు భారీ సంఖ్యలో అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్‌లో కనిపించాయి. తక్షణమే భారతీయ సైన్యం





స్పందించింది. ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దానికి సంబంధించిన వీడియోను ఆర్మీ విడుదల చేసింది. ఇకపోతే పాక్ తప్పుడు ప్రచారాలకు చైనా దోహదపడుతోంది. పాక్, చైనా రెండూ కలిసి భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 పై తప్పుడు ప్రచారానికి తెగబడ్డాయి.. సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ పోస్టు చేస్తున్న తప్పుడు ప్రచారాలను చైనా ప్రచారంలోకి తెస్తోంది..భారత్ దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్తాన్ ఎలాగైనా కసి తీర్చుకోవాలనే అక్కసుతో ఏవేవో కుటిల ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడడం, డ్రోన్‌లో దాడులు చేయడం వంటి ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇండియన్ ఆర్మీ వాటిని దీటుగా ఎదుర్కొంటోంది. అయితే ఈ క్రమంలో పాకిస్తాన్ విష ప్రచారానికి సిద్ధమైంది. భారత్ మిలిటరీ స్థావరాలపై దాడి చేశామంటూ ఒకసారి, పాక్ సైబర్ సైన్యం దాడిలో భారత్ పవర్‌గ్రిడ్ 70శాతం నిర్వీర్యమైపోయిందని మరోసారి.. ఇలా తప్పుడు వార్తలు పోస్టు చేస్తోంది. అయితే అ వార్తలన్నీ ఫేక్ న్యూస్ అంటూ భారత వార్తాసంస్థ స్పష్టం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా, భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400పై దాడి చేశామంటూ మరో వార్తను ప్రచారం చేసింది. భారత శక్తిమంతమైన క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్‌కు చెందిన జేఎఫ్-17 యుద్ధ విమానంతో కూల్చేశామంటూ పాక్ ప్రభుత్వ రంగ మీడియా సంస్థ పేర్కొంది. అయితే ఈ వార్తలను చైనా ప్రభుత్వ రంగానికి చెందిన మీడియా ప్రచారంలోకి తెచ్చింది. అలాగే అజర్ బైజన్‌కు చెందిన మరో సంస్థ కూడా ఈ వార్తను వైరల్ చేసింది. ఈ వార్తలపై భారత ఆర్మీ అధికారులు స్పందించారు. పాక్ చేస్తున్న ప్రచారం తప్పు అని భారత సైనికాధికారులు తెలియజేశారు.ఎస్-400.. అనేది అత్యాధునిక రక్షణ వ్యవస్థ అని చెప్పొచ్చు. దీని రాడార్ రేంజి సుమారు 600 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో మొత్తం మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులతో పాటూ వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా ఢీకొట్టగలదు. ఈ రక్షణ వ్యవస్థను ప్రపంచంలో ఇప్పటివరకు రష్యా, చైనా, టర్కీలు వినియోగిస్తున్నాయి.

# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

ములుగు,మే10(సాక్ష్యం): ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ



పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు-చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

## భారత్-పాక్‌ల మధ్య సయోధ్య కుదురుస్తాం

### పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ

న్యూఢిల్లీ,మే10(సాక్ష్యం): భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.



## తెలుగుదేశం సభ్యత కార్డులు పంపిణీ



**దేవరకొండబీ నేరడుగొమ్ము : మే 10(సాక్ష్యం)** నేరడుగొమ్ము మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డులను దేవరకొండ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య. ఆధ్వర్యంలో కార్యకర్తలకు అందజేశారు. వస్కుల కృష్ణయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. శనివారం నేరేడుముగొమ్ము మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక డిజిటల్ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు అందజేశారు అలాగే సీనియర్ నాయకులు బోడ దనయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ శాఖలు వేయడం జరిగింది రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము సీనియర్ నాయకులు బోడ దనయ్య యాదవ్ , వెంకటయ్య, నేవావత్ వెంకటి,కుంభం యాదయ్య, కటుకురి శ్రీను,గడ్డం చిన్న వెంకటయ్య,గంట చిన్న వెంకటయ్య,పంబల శివ, బోడ అజయ్, బోడ రాకేష్ కుమార్ , బోడ జయమ్మ తదితరులు పాల్గొన్నారు..

## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు

- కొత్త నిబంధనల మేరకు కఠిన చర్యలు ఉంటాయి
- పట్టణ సిఐ శివశంకర్







**కోదాడ మే 10 (సాక్ష్యం)** తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని కోదాడ పట్టణ సిఐ శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల ప్రకారం కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో పరిధిలో చేపట్టిన సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడ్డ మైనర్లు వారి తల్లిదండ్రులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని 45 మంది మైనర్ వాహనదారులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మొదటి తప్పుగా భావించి ఒక్కొక్కరికి 1500 చొప్పున ఫైన్ వి దించినట్లు తెలిపారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం, రోడ్డు నిభందనలు, మోటారువాహన చట్టం ప్రకారం మైనర్స్ వాహనాలు నడపడం నిషేదం, మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ ఒకసారి పట్టుబడితే వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని అన్నారు. మైనర్ పట్టుబడితే ఒక సంవత్సరం వరకు వెహికల్ రిజిస్ట్రేషన్ ఆగిపో ప్రమాదం ఉందన్నారు.రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ప్రభుత్వాలు కఠిన చట్టాలను, నిబంధనలను రూపొందించాయి అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పోలీసు శాఖ పటిష్టంగా అమలు చేస్తుంది అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ కు గరిష్ఠంగా 25 వేల రూపాయల వరకు జరిమానా ఉంటుంది, తల్లిదండ్రులను కూడా కోర్టులో హాజరు పరుస్తాం అన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్స్ ఒకసారి పట్టుబడితే వారి వివరాలను రవాణాశాఖవారికి పంపుతాం అని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తు దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చర్యలు ఉంటాయి లైసెన్స్ సీజ్ చేయడం, భారీగా జరిమానా విధించడం, జైలుకు పంపడం జరుగుతుందిఅని. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిరోజూ వాహనాలు తనిఖీ చేస్తున్నాము అన్నారు, పట్టుబడ్డ మైనర్స్ కు కౌన్సిలింగ్ ఇస్తూ, ఇకనుండి నూతన నిభందనలు ప్రకారం చర్యలు ఉంటాయి. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు రంజిత్ రెడ్డి, సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ఏఎస్ఐలు షేక్ ఖయ్యూం, శ్రీనివాసులు, రమేష్, సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు అధ్యక్షుడు కాశపోగు జాన్



**అలంపూర్ డివిజన్ ( సాక్ష్యం న్యూస్ ) మే 10:** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల నిర్బంధ తనిఖీలు చేస్తోందని ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు.శనివారం దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ,వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం అన్నారు.కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నామని, రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదన్నారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ జర్నలిస్టుకు అన్యాయం జరిగిన న్యాయం జరిగే వరకు ముందుండి పోరాడుతామని దళిత జర్నలిస్టు ఫోరం అని అన్నారు.

## మీసేవ జిల్లా ఉపాధ్యక్షుడిగా యం శంకర్

**నర్వ మే 10 ( సాక్ష్యం న్యూస్ )** మీసేవ అసోసియేషన్ నూతన కమిటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా రెండవ సారి నర్వ మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ ను రాష్ట్ర కమిటీ నియమించింది.శనివారం నారాయపేట జిల్లా కేంద్రం లోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నూతన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నిర్వాహకులకు మీసేవ అసోసియేషన్,మీసేవ ఫెడరేషన్ గురించి జిల్లాలోని ఆయా మండలాల మీసేవ నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలు చేశారు.జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నర్వ మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా శంకర్ కు తోటి మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు





**కోదాడ మీ 10 ( సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. డైకిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ శనివారం జరిగిన ప్రాంగణ ఎంపికలో 24 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సిద్ధార్థ , కిషోర్ మరియు విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించడం జరిగింది.ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, స్రవంతిలను అభినందించడం జరిగింది

## ఆధార్ కార్డు లేకున్నా మహిళలు బస్సులో ప్రయాణించవచ్చు

- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- ఆధార్ లేకున్నా ఇవి ఉంటే చాలంటున్న ఎండీ సజ్జనార్




**జనగామ జిల్లా బ్యూరో.సాక్ష్యం న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణహౌసౌకర్యం (మహాలక్ష్మి పథకం) కల్పించింది.ఈ పథకం తెలంగాణ మహిళలకు అందరికీ వర్తింపజేశారు. తెలంగాణరోడ్డు రవాణా సంస్థ ఆద్వర్యంలో నడిచే అన్ని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఆధార్ కార్డుతో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు. కాగా ఈ ఉచిత బస్సు పథకం పై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా బస్సులో ప్రయాణించే మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆధార్, ఓటర్ గుర్తింపు, డ్రైవింగ్ లైసెన్స్‌లను చూపించి ఉచిత టికెట్ పొందవచ్చని స్పష్టం చేశారు. కాగా ఓ నెటిజన్ ఆధార్ కార్డు మాత్రమే వ్యక్తి గుర్తింపు ఐడీ కాదని సోషల్ మీడియాలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను ట్యాగ్ చేసి ప్రశ్నించగా అతనికి సమాదానంగా ఈ విషయం చెప్పారు.ఆధార్ కార్డు లేని వారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌లను చూపించి ఉచిత టికెట్ తీసుకుని ప్రయాణించవచ్చని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది: సంగన్న



**నారాయణఖేడ్ మే 10 ( సాక్ష్యం న్యూస్ )** రేషన్ కార్డులో కొత్తగా పేరు నమోదు చేసుకున్న వారివి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముక్టాపూర్ సంగన్న అన్నారు. ప్రజలకు సన్న బియ్యం అందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులో పేరు నమోదు చేసుకున్న నెలరోజుల లోపే రేషన్ కార్డు మంజూరు అవ్వడం హర్షనీయమన్నారు. ఆవేశపడి కాకుండా ఆలోచించి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ ఇండ్లు




**నారాయణఖేడ్ మే 10( సాక్ష్యం న్యూస్ )** ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా వీటిని అర్హులైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ బడ నాయకులకు పలుకుబడి కలిగిన నాయకులకు కేటాయించడం సిగ్గుచేటువని. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకుండా ఖద్దరు చొక్కా వేసుకొని ఖరీదు మాటలు చెప్పి నాయకులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ప్రజలు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని చెప్పి కాంగ్రెస్ లీడర్ ప్రజల పేరు పోయిన శాంక్షన్ చేయించుకొని లీడర్ల జీబులు నింపుకున్నారని ఈసారి కూడా అలానే చేస్తారని ప్రజలు చెప్పు కుంటున్నారు. తక్షణమే ఈ ప్రభుత్వము ఈ ఎంపీ మరియు ఎమ్మెల్యే గారు నారాయణఖేడ్ నియోజక వర్గంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలని దీనిలో పక్షపాత ధోరణి వేయాలని లేనిచో ప్రజలు తిరగబడతారని ప్రజల తరఫున పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ కార్యచరణ రూపొందిస్తుంది అని ప్రజలకు మద్దతుగా ఏ ఉద్యమమైన చేపడుతుందని తెలిపారు.

## పాపన్నపేట బిజెపి మండల అధ్యక్షుడిగా సంతోష్ చారి




**సాక్ష్యం( పాపన్నపేట మే 10)** శనివారం భారతీయ జనతా పార్టీ పాపన్నపేట మండల నూతన అధ్యక్షులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మరియు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సమక్షంలో అందజేశారు. పార్టీని సంస్థగతంగా మండలంలో ముందు ఉంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి బిజెపిని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా నియామక పత్రం ఇచ్చిన జిల్లా నాయకులు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శంకరయ్య, తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సింధూరం సింహానాదమై..

యం యస్ విద్యా సంస్థల సీఈవో,
కోదాడ రచయితల సంఘం కోశాధికారి సేకు శ్రీనివాస రావు



**కోదాడ మే 10 (సాక్ష్యం)**

భరతమాత కండ్లల్లో
రౌద్రం సింధూరమై మెరిసింది.
విరబోసుకున్న కురులు
ఈటెలై ఎగబడుతున్నాయి.
అంతమొందించే అదనుకోసం
అనుక్షణం కాపు గాస్తుంది.
కేవలం ఉగ్రవాదంతో రగిలే
ముష్కరులనే మట్టుబెట్టాలని,
కదిలింది అమ్మ కదనరంగానికి
ద్రోహులకు బుద్ధి చెప్పాలని.
అమాయకులను చంపడం
మా అభిమతం కాదు.
దండెత్తిన దగాకోరులను
వదిలిపెట్టడం మాకు చేతకాదు.
అందుకే సింధూరం సింహనాదమై
మతోన్మాదాన్ని మట్టుబెట్ట
కాళికగా కదిలింది
భరతమాత నుదుటిన
"సింధూర్"గా మెరిసింది

యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో,
కోదాడ రచయితల సంఘం కోశాధికారి సేకు శ్రీనివాస రావు.

### సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శిగా

## సొప్పరి సోమయ్య ఏకగ్రీవ ఎన్నిక



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** సీపీఐ 4వ మహాసభలో సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శిగా సొప్పరి సోమయ్య శనివారం రోజున ఏకగ్రీవ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణంలోని అన్ని వార్డులలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాడుతానని, పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా జనగామ పట్టణ సహాయ కార్యదర్శిలుగా మోటే శ్రీశైలం, గుగులోత్ సఖి లు సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### ప్రమాదవశాత్తూ

## నీట మునిగి వ్యక్తి మృతి



**సాక్ష్యం(పాపన్నపేట మే 10)** ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన జనుముల శివరాములు (35) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.శనివారం గ్రామ శివారులోని కొత్తకుంట వద్ద ఉపాధి హామీ పనుల కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అందరూ కలసి వెళ్లారు.అందరూ పనులు చేస్తుండగా శివరాములు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న వాటర్ షెడ్ చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అతను రాక పోయేసరికి కుటుంబీకులు చెక్ డ్యాం వద్దకు వెళ్లగా ఒడ్డున చెప్పులు, దుస్తులు కనిపించాయి. నీటిలో గాలించగా మృతదేహం కనిపించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# త్వరలోన్నే ప్రకాశంజిల్లాలో 30 కోట్లతో ఆన్లైన్ మనీ యాప్ కుచ్చుటోపీ...?

- ఆన్లైన్ మనీ యాప్‌లపై అమాయకపు ప్రజల్లారా జరభద్రం..?
- ఎక్కువ మందిని చేర్పిస్తే అధిక లాభం ఇస్తామంటూ ప్రలోభాలు
- మీరు పెట్టిన డబ్బులు రెట్టింపవుతాయని యాప్ నిర్వాహకులు
- కింద చేరే వ్యక్తులు డబ్బులు కడుతుంటే పైన ఉన్న వ్యక్తులకు డబ్బులు వస్తూ ఉంటాయి
- ఏ క్షణంలోనైనా ఆన్లైన్ మనీ యాప్ ఆగిపోయే అవకాశం ఉంది?
- మీరు పెట్టిన పెట్టుబడులకు ఎవరు గ్యారెంటీ..?
- ప్లే స్టోర్ లో వచ్చే ప్రతి మనీ యాప్‌కు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..?
- ఆలోచించండి..ప్రజల్లారా మీ డబ్బులు ఊరకేం రాలా..?



**ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ఆర్థిక లావాదేవీలను,సైబర్ మోసాలతో ముడిపెట్టి జరుగుతున్న నేరాల్లో ఇది కూడా ఒకటి.గతంలో ఇలాంటివి చాలా జరిగాయి. ఇందులో ప్రత్యేకత ఏంటంటే స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా గొలుసుకట్టు పద్ధతిలో ఎక్కువ మందిని మోసం చ్దేసి డబ్బులు దోచుకోవడం."అధిక మొత్తంలో రిటర్న్ ఇస్తామంటే ఆశపడి డబ్బులు పోగొట్టుకున్నాం" అని కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన అనేక మంది పోలీసులను ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన పోలీసులు అదొక గొలుసు కట్టు విధానమని,మోసమని తెలిపారు.

**బలహీనతే పెట్టుబడి ..**

"డేటామీటర్ ఏఐ యాప్‌ను సంక్షిప్తంగా డాయ్ యాప్ అంటున్నారు.ఇదొక మనీ సర్క్యులేషన్ చైన్ లింక్ యాప్.ఇది ఆరు సంవత్సరాల నుంచి లావాదేవీలు నిర్వహిస్తోంది.దీని మెయిన్ బ్రాంచ్ ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో దీని లింకులు ఉన్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.మీరు పెట్టిన డబ్బులు రెట్టింపవుతాయని యాప్ నిర్వాహకులు చెబుతారు.మీరు మరికొందరిని చేర్పిస్తే వాళ్ల ద్వారా మీకు కమీషన్ వస్తుందని నమ్మిస్తారు.ఇలాకృష్ణాజిల్లా,ప్రకాశం,కర్నూలు,కడపలో చాలా మంది అందులో డబ్బులు పెట్టాక చివరకు ఆ యాప్‌ను ఏదో ఒక రోజు ఆపేస్తారు.మరుసటి క్షణంలో వందల మంది కోట్ల రూపాయల డబ్బును పోగొట్టుకుంటారు.ఇప్పటికే 173 మంది బాధితులు దాదాపు రూ.5 కోట్లు నష్టపోయినట్లు పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు అందాయంటా..?ఇది తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాదంటా..?దేశంలోని చాలా ప్రాంతాలకు ఈ చైన్ నెట్‌వర్క్ విస్తరించింది.ఉదాహరణకు ఇందులో వి1 నుంచి వి7 వరకు వేర్వేరు లెవల్స్ ఉంటాయి.ఒక వ్యక్తి పది మందిని గ్రూపులో జాయిన్ చేయించి రూ.30 వేలు పెట్టుబడి పెట్టిస్తే ఆ వ్యక్తికి నెలకు రూ.1,000 కమీషన్ వస్తుంది. 60 మందిని జాయిన్ చేయిస్తే వి3కి చేరుకుంటారు. గరిష్టంగా 500 మందిని జాయిన్ చేయించగలిగితే వి7 లెవల్‌కి చేరుకుంటారు.అలా కోటి రూపాయలు ఇన్వెస్ట్ చేయిస్తే,ఆ వ్యక్తికి నెలకు రూ.లక్ష వరకు డబ్బులు ఇస్తామని ఆ యాప్‌లో రాశారు." "పేటిఎం ద్వారా రోజుకు రూ.99 వేల వరకు రీఛార్జ్ చేసుకోవచ్చు.అలా రీఛార్జ్ చేసుకున్న వెంటనే ఈ అమౌంట్ యాప్‌లో కనిపిస్తుంది.లక్ష రూపాయలు దాటితే వేరే అకౌంట్ నెంబర్లు ఇస్తారు"అని సైదులు తెలిపారు."రూ.99వేలు కడితే రోజూ రూ.3818 లెక్కన 15 రోజుల పాటు ఇస్తామని చెప్పారు. తర్వాత మనం కట్టిన డబ్బు వెనక్కి ఇస్తామని చెప్పారు.దాంతో నేను చేరాను.మరో 15 మందిని చేర్పించాను.వాళ్లకు కూడా రోజూ అమౌంట్ వచ్చేది. అలా జులై 19 వరకు లావాదేవీలు జరిగాయి. కమీషన్లు కూడా చెల్లించారు.జులై 20,21న ఆఫర్లు పెట్టారు.రూ.15 వేలు కడితే రూ.30 వేలు అకౌంట్‌లో పడుతుందని చెప్పారు.అలా నమ్మి నేను రూ.74,000 పెట్టాను.22వ తేదీ నుంచి విత్ డ్రాయల్ ఆగిపోయింది.23వ తేదీ కల్లా మోసపోయామని తెలిసింది.

**'కింద స్థాయి వారు నష్టపోతారు'**

ఇదొక చైన్ సిస్టమ్.అంటే కింద చేరే వ్యక్తులు డబ్బులు కడుతుంటే పైన ఉన్న వ్యక్తులకు డబ్బులు వస్తూ ఉంటాయి.ఇలాంటి పిరమిడ్ స్కీముల వ్యవస్థలో డబ్బులను ఒకచోట పెట్టుబడిగా పెట్టి తద్వారా వచ్చే ఆదాయాన్ని సభ్యులకు పంచడం అనేది ఉండదు.కొత్తగా చేరే వారు చెల్లించే డబ్బుల నుంచే కమీషన్లు లేదా ప్రతిఫలం చెల్లిస్తుంటారు. ఇటువంటి స్కీములను ప్రారంభించే వారి ఉద్దేశం డబ్బులను దోచుకోవడమే తప్ప ఇందులో వ్యాపారం, లాభ నష్టాల లాంటివేమీ ఉండవు.అందుకే తక్కువ సొమ్ము పెట్టుబడి పెడితే అధిక మొత్తం చెల్లిస్తామని ఆశ చూపిస్తుంటారని పోలీసులు తెలిపారు.

ఇలాంటి స్కీముల్లో స్వల్పకాలంలోనే రెట్టింపు డబ్బులు చెల్లిస్తామని వల విసురుతారు. "యాప్‌లో మీ డబ్బులు ఇంత ఉన్నాయని చూపిస్తారు.కానీ డబ్బులు మన బ్యాంక్ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ కావు.యాప్ నిర్వాహకులు డబ్బులన్నీ తీసుకుని ఆ తర్వాత యాప్‌ను బ్యాన్ చేస్తారు. దీంతో కొత్తగా అందులో జాయిన్ అయిన వారందరూ నష్టపోతారు"అని సామాజిక మేధావులు తెలిపారు.

ఇలాంటి మోసాల పై ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు.

**ఎలా ఫిర్యాదు చేయాలి..?**

డబ్బులు నష్టపోకూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నారు. సులభంగా డబ్బులు వస్తున్నాయంటేనే అందులో ఏదో తప్పు లేదా మోసం ఉందని అర్థం చేసుకోవాలి.తక్కువ కాలంలో రెట్టింపు లాభాలు,వడ్డీ ఇస్తామని ఎవరు చెప్పినా కచ్చితంగా అనుమానించాలి.తెలిసినవాళ్ళు,స్నేహితులు, బంధువులు చెప్పారని కాకుండా సొంతంగా పరిశోధించి తెలుసుకోవాలి.అత్యాశకు పోయి డబ్బులు పెడుతూ పోతే ఏదో ఒక రోజు కచ్చితంగా మోసపోతారు.ఇంటర్నెట్‌లో ఇటువంటి మోసాల నివారణకు సంబంధించి చాలా సమాచారం అందుబాటులో ఉంది. వాటిని చదివి తెలుసుకోవచ్చు.ఒకవేళ మోసపోతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1903కి ఫోను చేసి ఫిర్యాదు చెయ్యాలి.సైబర్ నేరాల్లో తొలి గంట చాలా ముఖ్యం అని పోలీసులు చెబుతున్నారు.మోసపోయినట్లు గుర్తించిన వెంటనే పోలీసులను సంప్రదించాలి. దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చెయ్యాలని వారు సూచించారు.

**కోసమెరుపు :-**

పైన పేర్కొనబడిన ఆన్లైన్ మనీ యాప్ మాదిరిగానే పశ్చిమ ప్రకాశంజిల్లాలో కూడా పలు పోలీస్ స్టేషన్లోకి కూడా ఇలాంటి ఆన్లైన్ మనీ మోసాల పై బాధితులు కొందరు ఫిర్యాదులు చేసినప్పటికీ,పోలీస్ శాఖ అధికారులు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టకుండానే బాధితులను బెదిరింపులకు గురి చేయడం పట్ల ఆన్లైన్ మనీ యాప్ మోసగాళ్లకు, కొందరు అవినీతి పోలీసులకు మధ్య లాలూచీ ఏంటో,లాభమేంటో అర్థం కావడం లేదంటూ మరికొందరు బాధితులు లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి తక్షణమే బాధితుల ఫిర్యాదుల మేరకు ఎఫ్ఐఆర్ చేర్చి,విచారణ చేపట్టి అక్రమార్కులను చట్టపరంగా శిక్షించి,బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా నాకు చర్యలు తీసుకోవాలని సామాజిక మేధావులు వాపోతున్నారు.(...మరిన్ని వివరాలతో సోమవారం నాడు ఎర్రగొండపాలెం మండల కేంద్రంగా జరుగుతున్న ఆన్లైన్ మనీ యాప్ మోసాల పై మీ సాక్ష్యం దినపత్రికలో ప్రత్యేక సంచికతో ప్రచురణ జరుగును...)

## నర్సింగ్ విద్యార్థి మహేశ్వరీ కుటుంబానికి ఆర్థిక సాయం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ( సాక్ష్యం న్యూస్ ) మే 10:** వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థి కుటుంబాన్ని బిజెపి నేతలు పరామర్శించారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ మాగనూర్ మండలం గురురావ్ లింగంపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి అనే నర్సింగ్ విద్యార్థిని వారం రోజుల క్రితం గద్వాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నిన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్,ప్రతాప్ రెడ్డి,చిట్యాల లక్ష్మణ్,అశోక్ గౌడ్ తదితర బిజెపి నాయకులు విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సింగ్ చదువుతున్న మహేశ్వరి రోడ్డు ప్రమాదంలో మరణించడం వారి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. అతి బీద కుటుంబానికి చెందిన కష్టపడి నర్సింగ్ చదువుతున్న సమయంలో ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమన్నారు. సొంత ఇల్లు కూడా లేని మహేశ్వరి తల్లితండ్రులకు ప్రభుత్వం ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని కొండయ్య, రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతి చెందిన మహేశ్వరి కుటుంబానికి కొండయ్య,రవికుమార్ లు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజికవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సైనికుల సాహసం వల్లే భారతదేశం సురక్షితం

– జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ( సాక్ష్యం న్యూస్ ) మే 10:** సైనికుల సాహసం వల్లనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని అని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపుర్ల గ్రామ యువకుడు అనిల్ అగ్నివీర్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ సైన్యంలో చేరాలనే ఆలోచన ఎంతో గొప్పదని ఇది అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఈ యువకుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. పటిష్టమైన భారత సైన్యం ముందు పాకిస్తాన్ తోక ముడుచుకోవాల్సిందే అని కొద్దిగాటించారు. ఈ కార్యక్రమంలో చిన్నపొర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తపస్ జిల్లా సహకార్యదర్శి శేషప్ప, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ, గోపాల్, తిరుపతి నాయక్, లక్ష్మణ్ గ్రామ యువకులు రవికుమార్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాస పథకం

- 12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాల పోడు భూములకు పథకం వర్తింపు
- 2.10 లక్షల చెంచు, గిరిజన రైతులకు మేలు
- మన్ననూర్‌లో మే 18 తేదీన ముఖ్య మంత్రి చే పథకం ప్రారంభం
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్









**నాగర్ కర్నూల్ ( సాక్ష్యం న్యూస్ ) మే 10:** శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఉద్యానవన శాఖ , భూగర్భ జల శాఖ,ఐటిడిఏ, డిటిడిఓ అధికారులతో, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించి చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.%=ాఖీ=% పట్టా ఉన్న పోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వలన గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని , ప్రభుత్వం అట్టి పొడుభూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో బోరు బావులను త్రవ్వించి,సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు.తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , అవగాడ్రో, నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని,డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్ పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ,డీఎఫ్ఓ రోహిత్ గోపిడి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు.మన్ననూరులో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మే 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు, అందుకు చర్యలను యుద్ధ ప్రాతిపదికన 24 గంటల పాటు సంబంధిత శాఖల బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలోనీ పోడు భూములను %ణఖీూ% రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పోడు భూముల ను పరిశీలించారు.భూగర్భ శాఖ అధికారులు బోర్ వేయడానికి గల ప్రాంతాలను గుర్తించే పనులు చేపట్టగా కలెక్టర్ పరిశీలించారు.మాచారం లో ముఖ్య మంత్రి సభ నిర్వహించడానికి గల ప్రాంతాలను జిల్లా ఎస్పీ, డి ఎఫ్ ఓ లతో పరిశీలించారు.ఈ సమీక్షా సమావేశంలో అచ్చంపేట ఆర్ డి వో మాధవి, గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, మిషన్ భగీరథ డీఈ ఈ ఇంట్రా హేమలత అధికారి జాఫర్, ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు: షి టీమ్ పోలీసులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ( సాక్ష్యం న్యూస్ ) మే 10:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ సమ్మర్ క్యాంప్ లో ఉన్న విద్యార్థులకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అందరూ సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను, విద్యార్థులను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన ధైర్యంగా షి టీమ్ పోలీసులకు నెంబర్. 8712670398 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విరాట్ టెస్టులకు గుడ్ బై?

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొద్ది రోజుల కిందటే బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జూన్‌లో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందే విరాట్ టెస్టులకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నాడట. తన రిటైర్మెంట్ ఆలోచనను పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐకు విరాట్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. బీసీసీఐ కూడా దీనిపై స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రిటైర్మెంట్ విషయంలో మరోసారి ఆలోచించుకోవాలని విరాట్‌కు సూచించిందట. ఇక త్వరలోనే ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ఈ సిరీస్‌తోనే టీమ్ఇండియా 2025- 27 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ప్రారంభం కానుంది. ఒకవేళ విరాట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే, ఈసారి ఇంగ్లాండ్‌కు వెళ్లే జట్టులో అనుభవం లేని యంగ్ ప్లేయర్లే ఉండే ఛాన్స్ ఉంది.కాగా, 36ఏళ్ల విరాట్ ఇప్పటివరకు 123 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. ఏడుసార్లు 200ం స్కోర్ సాధించాడు. ఇక 2014లో కెప్టెన్‌గా ప్రమోట్ అయ్యాడు. 68 టెస్టుల్లో టీమ్ఇండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో భారత్ 40మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 17 టెస్టుల్లో ఓడగా, 11 డ్రా గా ముగిశాయి. విన్నింగ్ పర్సెంటేజీ 58.82గా ఉంది. గతేడాది టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ అనంతరం పొట్టి ఫార్మాట్‌కు విరాట్ రిటైర్మెంట్ ఇచ్చేశాడు. అప్పట్నుంచి టెస్టు, వన్డేల్లో కొనసాగుతున్నాడు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కూడా టీ20 నుంచి తప్పుకున్నారు. ఇక రోహిత్ శర్మ రీసెంట్‌గానే టెస్టు ఫార్మాట్‌కు కూడా గుడ్ బై చెప్పాడు. జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు టీమిండియా వెళ్లనుంది. దీని కోసం జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతలో రోహిత్ మొదట తప్పుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ కూడా అదే బాటలో వెళ్తున్నాడు. టెస్టు ఛాంపియన్ షిప్ రేస్ మొదలుకానుంది. ఇలాంటి టైంలో ఇంగ్లండ్ టూర్‌కు కీలకమైన ఇద్దరు సీనియర్లు లేకపోవడం పెద్ద లోటు కానుంది. అందుకే రోహిత్‌ను ఎలాగో ఆపలేకపోయిన బీసీసీఐ, కోహ్లీనైనా ఆపాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. టెస్టుల్లో అడుగు పెట్టినప్పటి నుంచి కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. కేవలం గతేడాది నుంచి మాత్రమే కోహ్లీ ఫామ్‌లో ఉండటం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చాలా ఇబ్బంది పడ్డాడు. ఐదు టేస్టులు ఆడిన కోహ్లీ కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. పెర్త్‌లో సెంచరీ చేసి ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించుకున్నా తర్వాత మ్యాచ్‌లలో ప్రభావం చూపలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌లలో కేవలలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఈ టెస్టు సిరీస్‌లో పది సార్లు అవుటైన కోహ్లీ 8సార్లు కూడా స్లిప్‌లోనే క్యాచ్ ఇచ్చిన తన బలహీతను బహిర్గతం చేసుకున్నాడు.ఇప్పటి వరకు కోహ్లీ 123 టెస్టులు ఆడాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. మొత్తంగా 9,230 పరుగులు చేశాడు.

# మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్న బీసీసీఐ

## కెప్టెన్ రేసులో ముందంజలో గిల్ ?

ఐపీఎల్ 2025 సమయంలో రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. హిట్ మ్యాన్ సోషల్ మీడియాలో ఒక పోస్టును పంచుకోవడం ద్వారా తన రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారనేది ఇప్పుడు ఉన్న అతిపెద్ద ప్రశ్న. అయితే భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు. దీనిపై తాజాగా కీలక అప్‌డేట్ వచ్చింది.రోహిత్ శర్మ అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ పరిస్థితిలో ఇప్పుడు బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసుకోవాలి. క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నట్లు తెలిసింది. కొత్త కెప్టెన్‌ను ప్రకటించడానికి బీసీసీఐ మీడియా సమావేశాన్ని కూడా ప్లాన్ చేసింది. ఐపీఎల్ 2025 తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. అక్కడ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడతారు. ఈ పర్యటనలో భారత జట్టుకు కొత్త టెస్ట్ కెప్టెన్ రాబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేసే ముందు కొత్త భారత టెస్ట్ కెప్టెన్‌ను ప్రకటిస్తారు.రోహిత్ శర్మ తర్వాత శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు నాయకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. గిల్ ఈ రేసులో ముందంజలో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుకుంటే.. బుమ్రా చాలా ముఖ్యమైన సిరీస్‌లు, టోర్నమెంట్లకు ముందు గాయం కారణంగా దూరమయ్యాడు. బుమ్రాకు తరచుగా గాయాల సమస్యలు ఉంటాయి. ఈ విషయంలో బుమ్రా కెప్టెన్సీ రేసులో



చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్ అయ్యే రేసులో గిల్ పేరు ముందంజలో ఉంది. శుభ్‌మన్ గిల్ భారత్ తరఫున టెస్ట్, వన్డే మ్యాచ్‌లు నిరంతరం ఆడుతున్నాడు.మీడియా నివేదికల ప్రకారం.. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలని ఆలోచిస్తున్నాడు. దీని గురించి విరాట్ కోహ్లీ బీసీసీఐతో కూడా మాట్లాడాడు. కానీ బీసీసీఐ, జట్టు యాజమాన్యం కొంత సమయం తీసుకుని జాగ్రత్తగా ఆలోచించమని కోహ్లీకి సూచించినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ జట్టుకు చాలా ముఖ్యమైన ఆటగాడు కావడంతో ఇంగ్లాండ్ పర్యటనకు జట్టుతో వెళ్లాలని జట్టు యాజమాన్యం కోరుకుంటోంది. విరాట్ కోహ్లీ ఇంతకు ముందు ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో చాలా పరుగులు చేశాడు.

# మేము మీతో నిలబడతాము

## భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన

ఇండియా-పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది. ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు.క్రీడారంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది.మే 11, ఆదివారం నాడు ఈ ట్రై-సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించనుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు. ఆమె మాటలు, ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండి, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి.




# చిక్కుల్లో అంబటి రాయుడు

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం



దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది.అంబటి రాయుడు '%శ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తిప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు–"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# ప్రేయసితో పబ్లిక్‌గా చక్కర్లు కొడుతున్న గబ్బర్..

శిఖర్ ధావన్, అతని ప్రేయసి సోఫీ షైన్ మరోసారి అభిమానుల దృష్టిని ఆకర్షించారు. వీరిద్దరూ ఇటీవల ఎక్కడో కనిపించినట్లు, ఈ జంట తమ సంబంధం గురించి గోప్యంగా సంకేతాలు ఇచ్చినప్పటికీ, ఇప్పుడు వారు ఒకరికొకరు సహజంగా, ప్రేమలో ఉన్నట్లు కనిపించారు. ఈసారి, వారు తమ ప్రేమను దాచుకోవాలని కోరుకోకుండా, పూర్తిగా ఎంజాయ్ చేస్తూ కలిసి కనిపించారు. శిఖర్ ధావన్ తన ప్రేయసితో విమానాశ్రయం ప్రదేశంలో బయటకు నడుస్తూ కనిపించాడు. గబ్బర్ ఎర్రటి బాలెన్సియాగా టీ షర్ట్, నల్ల జాగర్లు, ఎర్రటి స్నీకర్లతో చాలా స్టైలిష్ గా కనిపించాడు. తన సిగ్నేచర్ సన్నీలను ధరించి, ధావన్ తన ప్రత్యేకమైన స్టైల్ చూపిస్తూ, ఏదైనా అతను ధరించిన దుస్తులలో ప్రశంసలు పొందేవాడిగా కనిపించాడు. అదే సమయంలో, సోఫీ షైన్ కూడా తన స్టైలిష్ లుక్‌లో కనిపించింది. పౌడర్-బ్లూ షర్ట్, రిలాక్స్-ఫిట్ జీన్స్, డార్క్ షేడ్స్‌తో ఆమె సున్నితమైన శైలిలో కూల్‌గా కనిపించింది. %జ%గత ఏడాది, శిఖర్ ధావన్ తన భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయిన తర్వాత, చాలా నిశ్శబ్దంగా ఉండే ప్రయత్నం చేశారు. అయితే, సోఫీ షైన్ ఈ జంట ప్రేమకథను బయటపెట్టాలని నిర్ణయించుకుంది. గత వారం, సోఫీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో "నా" అంటూ ఒక మధురమైన పోస్ట్ పంచుకుంది. ఈ పోస్ట్ అభిమానులందరినీ ఆశ్చర్యపరిచింది, ఎందుకంటే ఈ విధంగా ఆమె ఈ ప్రేమను అధికారికంగా ప్రకటించింది. ఇంతవరకు, శిఖర్-సోఫీ ఈ ప్రేమకథను జూన్ 2023లో ప్రారంభించారు. మొదట, ధావన్ సోఫీ షైన్ పోస్ట్‌లలో ఒకదాన్ని లైక్ చేయడంతో ఈ కథ మొదలైంది. మొదటి చూపులో అది ఒక సాధారణ స్నేహం వంటిదిగా కనిపించగా, తరువాత అది ఒక ప్రేమకథగా మారింది. ఈ జంట దుబాయ్‌లో కలిసినట్లు చెబుతున్నారు, అక్కడ వారు స్నేహితులుగా మొదలయ్యారు, అయితే తరువాత వారి మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది. ఈ జంట ప్రస్తుతం ఒక సంవత్సరం పాటు కలిసి ఉంటున్నట్లు సమాచారం. అందువల్ల, వారు తరచూ కలిసి కనిపించడం, తమ ప్రేమను వ్యక్తం చేయడం కొనసాగిస్తుంటారు.





# టీమిండియా టెస్ట్ కెప్టెన్సీకి బుమ్రా సరైనోడు

## మాజీ క్రికెటర్ మదన్ లాల్

టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఇవ్వాలని మాజీ క్రికెటర్ మదన్ లాల్ అభిప్రాయపడ్డారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని, రోహిత్ శర్మ స్థానాన్ని అతను మాత్రమే భర్తీ చేయగలడని చెప్పాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని హిట్ మ్యాన్ తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో సెలెక్టర్ల సూచనల మేరకే అతను వీడ్కోలు పలికి ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్‌ను స్వాగతించిన మదన్‌లాల్.. తదుపరి కెప్టెన్‌గా బుమ్రానే నియమించాలని సూచించారు. వైస్ కెప్టెన్‌గా కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని చెప్పారు. 'టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రాకు అవకాశం ఇవ్వాలి. అతనే సరైనోడు. ఫిట్‌నెస్ అనేది భిన్నమైన అంశం. బుమ్రా ఫిట్‌గా ఉండి అందుబాటులో ఉంటే మాత్రం టెస్ట్ కెప్టెన్సీకి అతనే సరైనోడు. వైస్ కెప్టెన్‌గా యువ ఆటగాళ్లను నియమించవచ్చు.'అని మదన్ లాల్ చెప్పుకొచ్చారు.రోహిత్ శర్మ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మదన్ లాల్ సమర్థించారు. పెద్ద ఆటగాళ్లు జట్టులోకి వచ్చినప్పుడు, వారికి మొదటి ప్రాధాన్యత లభిస్తుందని, అయితే ఫామ్ ఎప్పుడైనా మారవచ్చని ఆయన అన్నారు. రోహిత్ తన నిర్ణయం గురించి బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకొని ఉంటాడని అభిప్రాయపడ్డారు.జస్‌ప్రీత్ బుమ్రా ఇప్పటి వరకు మూడు టెస్టుల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అందులో భారత్ ఒకటి గెలిచి మరో రెండింటిలో ఓడింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా సారథ్యంలోనే టీమిండియా శుభారంభం చేసింది. అయితే ఈ సిరీస్‌లో ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెట్టి బౌలింగ్ చేయడం వల్ల ఆఖరి మ్యాచ్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురయ్యాడు. ఈ గాయంతో సుదీర్ఘ కాలం జట్టుకు దూరంగా ఉన్నాడు. ఈ గాయాల బెడదతోనే బుమ్రాను లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి నెలకొంది. జూన్ 20 నుంచి టీమిండియా.. ఇంగ్లండ్ పర్యటన మొదలవ్వనుంది.



# “తెలుగు వారి ఆత్మగౌరవం”

**తెలుగుజాతి ఐక్యతను ఆకాంక్షించిన తెలుగోడు !**
**తెలుగు వారి గోడు విని తీరాల్సిందే అని రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు !**
**మన, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కథా నాయకుడు, మహా నాయకుడు అయిన మన అన్న నందమూరి తారక రామారావు.**

ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ వేడుకలు సౌదీ అరేబియాలో “సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య”ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామారావు గారి తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్, ప్రముఖ సినీ నటి ప్రభ, నందమూరి బెనర్జీ, నందమూరి బిజిలి గారు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అతిథులను ఈ కార్యక్రమంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు కోనేరు ఉమా మహేశ్వరరావు, మరియు ఈవెంట్ చైర్ కందిబేడల వరప్రసాద్,మరియు “సౌది అరేబియ

## సౌది అరేబియాలో ఘనంగా జరిగిన "ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు"

తెలుగు సమాఖ్య” కార్య వర్గ సభ్యులు మరియు ఇతర తెలుగు సంస్థలు సహయ సహకారాలతో మరియు తదితరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ – మన అన్నగారి శతజయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రతి దేశంలో జరుపుకుంటున్నాం. రాజకీయ, సినీ రంగాల్లో చెరగని ముద్ర వేశారు అన్నగారు. మనకు రాముడు, కృష్ణుడు తెలుసు, అలాగే శరవన శకం తెలుసు, శాలివాహన రాజులు తెలుసు. ఆ తర్వాత తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకునేది, గుండెల్లో పెట్టుకునేది ఎన్టీఆర్ నే. ఆయన తన సినిమాల ద్వారా మంచి సందేశాన్ని సమాజానికి అందించారు. ఎన్టీఆర్ గారు సినిమాల్లో నటించేవారు అనేకన్నా జీవించారు అని చెప్పడం కరెక్ట్. రాజకీయాల్లో ఆయన



ఏం చెప్పారో అదే చేశారు. ప్రజా నాయకుడిగా మనసులు గెల్చుకున్నారు. అన్నారు

నందమూరి బెనర్జీ మాట్లాడుతూ – ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సినీరంగంలో ఎన్టీఆర్ ఖ్యాతిని మరో నటుడు అందుకోలేరు. ఆయన తను నటించే పాత్రల్లో జీవించేవారు. ఆ క్యారెక్టర్స్ ను అర్థం చేసుకునేవారు. ఒక్కో సినిమాలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి కూడా ప్రేక్షకుల్ని మెప్పించారు. మరో నటుడికి సాధ్యం కాని ఎన్నో ఘనతలు ఎన్టీఆర్ వెండితెరపై సుసాధ్యం చేశారు. అన్నారు.

ప్రముఖ నటి ప్రభ మాట్లాడుతూ – ఎన్టీఆర్ హీరోయిన్ ను అయినంత మాత్రాన నాపై ఇంత ప్రేమ, గౌరవం చూపిస్తున్న ఎన్టీఆర్ అభిమానులు అందరికీ కృతజ్ఞతలు. టి.డి.జనార్ధన్ గారు నన్ను గుర్తుపెట్టుకుని ఈ కార్యక్ర మానికి పిలిచారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. ఎన్టీఆర్ గారి జీవితంలోని ఎన్నో విశేషాలతో తారకరామం అనే పుస్తకం రాయడం అభినందనీయం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రలతో ప్రేక్షకుల్లో మనసుల్లో చిరస్మ రణీయులు అయ్యారు. ఆయన రాముడిగా, కృష్ణుడిగా, రావణాసురుడిగా, దుర్యోధనుడిగా..ఇలా ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో గుర్తుండిపోయారు. ఎన్టీఆర్ పిల్లలు కూడా ఆయన వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. పురంధేశ్వరి గారు ఢిల్లీ రాజకీయాల్లో గొప్ప స్థాయిలో ఉండటం మనందరికీ గర్వకారణం. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. అన్నారు.

ఎన్టీఆర్ తనయులు నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ – మా నందమూరి కుటుంబంపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కడుపు నిండిపోతోంది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు.

సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఇతరులకు ధన్యవాదాలు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశదేశాల్లో ముందుండి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్‌కు కృతజ్ఞతలు. తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అన్నట్లు మన తెలుగు వారు ఏ దేశంలో ఉన్నా మన తెలుగు తేజం, తెలుగు గౌరవం, ప్రత్యేకత చాటుకుంటాం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రల్లో అద్వితీయ నటన చూపించారు. ఆయన తను పోషించి ప్రతి పాత్రకు ఒక డిక్షనరీగా మారారు. అన్నారు.

అలాంటి మహనీయుడు శ్రీ నందమూరి తారక రామా రావు గారి సినీ వజ్రోత్సవం ఖండ ఖండాంతరాలు దాటి సౌది అరేబియాలో నిర్వహించటం ఒక గొప్ప సంచలనం.

సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు శ్రీ కోనేరు ఉమా మహేశ్వర రావు గారి ఆధ్వర్యంలో, శ్రీ కందిబేడల వర ప్రసాద్ గారి శ్రీ కారం చుట్టిన ఈ కార్యక్రమానికి ఇతర కార్య వర్గ సభ్యులైన ,శ్రీ నాగ శేఖర్ చందగాని , శ్రీ శర్మ చివుకుల , శ్రీ. కె వి ఎన్ రాజు శ్రీ దిలీప్ నాట్యం , శ్రీ రోహిత్ నంద , శ్రీ కిషోర్ అద్దంకి , శ్రీ సలీంషేఖ్ ,శ్రీ హరి కిషన్ ,శ్రీ ఎన్ వి బి కె కిషోర్ , శ్రీ మాజీద్ శ్రీ పాపారావు జుజ్జవరపు, శ్రీ శివ సిరిగిన , శ్రీ శ్రీనివాస్ గుబ్బాల , శ్రీ మనోహర్ ప్రసాద్ , శ్రీ విజయ్ కుమార్ సుంకవల్లి శ్రీమతి అనిత చెందగాని, శ్రీమతి రాజ్యలక్ష్మి , శ్రీమతి భ్రమర , శ్రీమతి శారద ,శ్రీమతి కాశ్మీరా సహకారంతో జయప్రదంగా జరగింది. ఈ కార్యక్రమాన్ని NRI వింగ్ గ్లోబల్ నెట్వర్క్ వైస్ ఛైర్మన్ అశ్విన్ అట్లూరి పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిగా పాల్గొన్న వీక్షకులను అలరించాయి.

## బ్రహ్మాజీ, యశ్వంత్ పెండ్యాల, ప్రసన్న కుమార్ నాని, మాన్యత ప్రొడక్షన్స్ ఇంటెన్స్ న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ 'కథకళి' గ్రాండ్ లాంచ్

బ్రహ్మాజీ, కమిటీ కుర్రోళ్ళు యశ్వంత్ పెండ్యాల లీడ్ రోల్స్ లో ప్రసన్న కుమార్ నాని దర్శకత్వంలో రూపొందనున్న ఇంటెన్స్ న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్



కథకళి. మాన్యత ప్రొడక్షన్స్ బ్యానర్ పై రవికిరణ్ కలిదిండి నిర్మిస్తున్నారు.

ఈ రోజు ఈ సినిమా పూజాకార్యక్రమాలతో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. నిహారిక కొణిదెల ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. హర్షిత్ రెడ్డి కెమరా స్విచాన్ చేశారు. బ్రహ్మాజీ స్క్రిప్ట్ అందించగా ఫస్ట్ షాట్ కి డైరెక్టర్ ప్రసన్న కుమార్ నాని దర్శకత్వం వహించారు.

మధు దామరాజు, మైమ్ మధు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. పవన్ మ్యూజిక్ అందిస్తుండగా, జితిన్ మోహన్ డీవోపీగా పని చేస్తున్నారు. నాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్.

గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా ‘కథకళి’ ప్రేక్షకులను సస్పెన్స్, భావోద్వేగాలు, రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది.నటీనటుల్లో అనుభవజ్ఞుడైన బ్రహ్మాజీ, తన ఇంటెన్సిటీతో క్యారెక్టర్ కి యూనిక్ నెస్ తీసుకోస్తున్నారు. గ్రౌండెడ్ పెర్ఫార్మెన్స్‌లకు పేరున్న యశ్వంత్ పెండ్యాల, అలాగే దామరాజు మధూ ప్రీత కూడా కథలో భావోద్వేగ, డ్రామాటిక్ లేయర్స్‌కు బలం జోడిస్తున్నారు. ప్రతి పాత్ర ప్రత్యేకమైన ఆర్క్‌తో రూపొందించబడుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

మూవీ లాంచింగ్ ప్రెస్ మీట్ లో నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. కథాకళి టీంకి బిగ్ కంగ్రాట్యులేషన్స్. యశ్వంత్ మా కమిటీ కుర్రాళ్ళు సినిమాల్లో నటించాడు. తన కొత్త సినిమా ముహూర్తానికి నేను రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మాజీ గారు యశ్వంత్ కి చాలా మంచి సపోర్ట్ ఇస్తారని భావిస్తున్నాను. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను.

హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ...కథా కళి టీం కి కంగ్రాజులేషన్స్. బ్రహ్మాజీ గారికి కంగ్రాట్యులేషన్స్. ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

బ్రహ్మాజీ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మాన్యతా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ ఈరోజు పూజా కార్యక్రమాలతో లాంచ్ అయింది. ఈ కథ నాకు చాలా నచ్చింది. ఈ సినిమాలో కథ హీరో. కాన్సెప్ట్ చాలా బాగుంది. నెక్స్ట్ మంత్ మీ బ్లెస్సింగ్స్ కావాలి'అన్నారు.

డైరెక్టర్ ప్రసన్న కుమార్ నాని మాట్లాడుతూ. మంచి ఇంట్రెస్టింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తో వస్తున్నాం నెక్స్ట్ మంత్ షూట్ స్టార్ట్ కాబోతోంది. అందరికీ థాంక్యు. ఈవెంట్ కి వచ్చిన అందరికీ థాంక్యు'అన్నారు

నిర్మాత మాట్లాడుతూ.. ఈ లాంచింగ్ ఈవెంట్ కి వచ్చిన అతిథులందరికీ థాంక్యూ సో మచ్. వారందరూ సపోర్ట్ చేయడానికి రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బ్రహ్మాజీ గారు ఇందులో చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేస్తున్నారు. చాలా మంచి టీం తో కలిసి సినిమా చేస్తున్నాం'అన్నారు

యశ్వంత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో హీరోలు ఎవరు ఉండరు. ఈ సినిమాకి హీరో కథ. కథను నడిపించే పాత్రలు ఉంటాయి. నిహారిక గారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బ్రహ్మాజీ గారికి థాంక్యూ సో మచ్'అన్నారు.

## ‘బద్మాషులు’ జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్ !!!

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి



దర్శకత్వంలో రూపొందున్న హిలేరియస్ ఎంటర్టైనర్ ‘బద్మాషులు’. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, C.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా, రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రాల్లో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.

## ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' ఫస్ట్ లుక్ రిలీజ్, 2025 దీపావళికి ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్

ప్రదీప్ రంగనాథన్ తను దర్శకత్వం వహించిన బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే'తో నటుడిగా అరంగేట్రం చేశారు, ఆ తర్వాత తమిళం, తెలుగు రెండింటిలోనూ విజయం సాధించిన తన రీసెంట్ హిట్ 'డ్రాగన్' తో మ్యాసీవ్ పాపులరిటీ సాదించారు. వరుస విజయాలతో ప్రదీప్ రంగనాథన్ తమిళ సినిమాల్లోనే కాకుండా తెలుగులో కూడా పేరు తెచ్చుకున్నాడు. పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా తమిళం-తెలుగు ద్విభాషా ప్రాజెక్టు చేస్తోంది. కీర్తిశ్వరన్ ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం కానున్నారు. 'ప్రేమలు' చిత్రంతో అందరినీ అలరించిన మమిత బైజు హీరోయిన్ గా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు.

ఈరోజు ఈ సినిమా టైటిల్‌ను అఫీషియల్ గా విడుదల చేశారు, అద్భుతమైన ఫస్ట్ లుక్‌ను రివిల్ చేయడంతో పాటు, విడుదల తేదీకి సంబంధించి ఒక అనౌన్స్మెంట్ చేశారు. యూత్ ని ఆకట్టుకునే విధంగా 'డ్యూడ్' అనే టైటిల్ తో రూపొందిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో ప్రదీప్ రంగనాథన్ ఇంటెన్స్ అవతార్ లో, ముఖం మీద గాయాలు, చేతిలో మంగళసూత్రం పట్టుకుని కనిపించారు. టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లో సూచించిన ట్లుగా, డ్యూడ్ మోడరన్ ట్విస్ట్ తో కూడిన పూర్తి ఎంటర్టైనర్



గా రూపొందుతోంది. ఈ చిత్రం 2025 దీపావళికి ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ని ఎంపిక చేసింది.

ఈ చిత్రానికి యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.ప్రొడక్షన్ ఇప్పటికే పూర్తి స్థాయిలో జరుగుతుండటంతో దీపావళికి సరైన ఎంటర్టైనర్ ను అందించడానికి టీం వేగంగా పని చేస్తోంది. డ్యూడ్ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది

### రవి బస్రూర్ రూపొందించిన ‘వీర చంద్రహాస’ ట్రైలర్ లాంచ్ చేసిన మాస్ కా దాస్ విశ్వక్ సేన్

కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం ‘వీర చంద్రహాస్’. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన ‘వేద’, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన ‘రాక్షస’ చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా ‘వీర చంద్రహాస’ తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. ‘వీర చంద్రహాస’ చిత్రంతో దర్శకుడిగా కూడా సత్తా చాటుతున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించగా, శిథిల్ శెట్టి, నాగశ్రీ జీఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై
ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. ఏప్రిల్ 18న కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీ తెలుగు రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శుక్రవారం ఈ మూవీ తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు.

ఈ సందర్భంగా మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ ‘‘వీర చంద్రహాస’ టైటిల్‌తో పాటు ట్రైలర్ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. రవి బస్రూర్ మల్టీ టాలెంట్ ఉన్న వ్యక్తి. ఇప్పటి వరకు ఆడియెన్స్‌ను తనదైన సంగీతంతో అలరించగా, డైరెక్టర్‌గా గానూ తానెంటో ప్రూవ్ చేశారు. ఎమ్‌వీ రాధాకృష్ణ గారు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్’ అని చెప్పారు.

ట్రైలర్ విషయానికొస్తే.. వీర చంద్రహాస అనేది 'మహాభారతం'లోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి యొక్క గొప్ప కథను చెబుతుంది. పరాక్రమవంతుడు, సద్గుణవంతుడు వీర చంద్రహాసుడు అవుతాడు. సినిమా చరిత్రలో మొట్టమొదటిసారిగా యక్షగానం వెండితెరపై పూర్తి వైభవంతో రావడం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీయెన్స్ ఇచ్చేలా ట్రైలర్‌ను కట్ చేసిన తీరు సినిమాపై అంచనాలు పెంచుతోంది. శివ రాజ్‌కుమార్ డిఫరెంట్ లుక్‌లో ఆకట్టుకున్నారు. రవి బస్రూర్ టేకింగ్‌తో పాటు ఆయన అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ట్రైలర్ రిలీజ్ సందర్భంగా నిర్మాత ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ ‘రీసెంట్‌గా కన్నడలో విడుదలైన ‘వీర చంద్రహాస’ చిత్రం హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది.

# మన దేశం హుందాగా బదులు చెప్పింది

**లెట్స్ సెల్యూట్ ద ఇండియన్ ఆర్మీ. హిట్3 ని ఆడియన్స్ బిగ్ మాస్ కమర్షియల్ సినిమాలా సెలెబ్రేట్ చేసుకోవడం హ్యాపీగా ఉంది**

**మేము ఊహించిన దానికంటే బిగ్ సక్సెస్ కావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది: సక్సెస్ మీట్ లో నేచురల్ స్టార్ నాని**

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది . ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీటింగ్ నిర్వహించారు..

సక్సెస్ మీట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సక్సెస్ సెలబ్రేషన్ గురించి డిస్కస్ వచ్చినప్పుడు దేశంలో పరిస్థితి సెన్సిటివ్ గా ఉంది కదా సెలబ్రేషన్స్ చేయొచ్చా అనే చర్చ వచ్చింది. శత్రువులు మనకి ఒక ప్రాబ్లం క్రియేట్ చేయాలని ప్రయత్నించారు. దానికి మన దేశం, సైన్యం చాలా హుందాగా బదులు చెప్పింది. వాళ్లు చేసిన పని వల్ల ఇండియాలో ఒకచోట సక్సెస్ సెలబ్రేషన్ క్యాన్సిల్ అయిందని ఒక సాటిస్ఫాక్షన్ కూడా వాళ్లకి ఇవ్వకూడదని ఉద్దేశంతో ఈ సెలబ్రేషన్ చేయడం జరిగింది. మనల్ని ఏమీ చేయలేకపోయారని స్టేట్మెంట్ పాస్ చేయాల్సిన బాధ్యత కూడా మన మీద ఉంది. లెట్స్ సెలబ్రేట్.. లెట్స్ సెల్యూట్ ద ఇండియన్ ఆర్మీ. సైన్యంలో ఉన్న అందరికీ నా, మా టీం తరఫునుంచి ఏ బిగ్ సెల్యూట్. హిట్ 3 సినిమా విషయానికొస్తే ఈ సినిమా సక్సెస్ అవుతుందని అనుకున్నాను కానీ ఈ స్థాయిలో సక్సెస్ అవుతుందని నేను ఊహించలేదు. ఒక క్రైమ్ థ్రిల్లర్ ని ఒక బిగ్ మాస్ కమర్షియల్ సినిమాలా సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. థియేటర్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తే అద్భుతం అనిపించింది. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మా టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. ఆ డైరెక్టర్ నాగేంద్ర గారు అన్ బిలియబుల్ సెట్స్ వేశారు. డిఓపి సాను గారు నా ఫేవరెట్. ఆయనతో నాది 4వ సినిమా. కథ చెప్పడానికి ఆయన బిగ్ స్ట్రెంత్. మిక్కీ సినిమాకి ఒక కొత్త టోన్ సెట్ చేసిన సౌండింగ్ ఇచ్చారు. డైరెక్షన్ డిపార్ట్మెంట్ అందరికీ థాంక్యు. సతీష్, లీ చాలా అద్భుతమైనటువంటి ఫైట్స్ ని డిజైన్ చేశారు. తెలుగు సినిమాలో ఎప్పుడు చూడని ఫైట్స్ ని ఆడియన్స్ చూశారు. శైలేష్ తో వర్క్ చేయడం చాలా ఫన్ గా ఉంటుంది. తను చాలా కూల్ గా పని చేసుకుంటూ వెళ్తాడు. తను ప్రతి సినిమాకి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వెళ్తున్నాడు.తనకిహిలేరియస్ కామెడీ టైమింగ్ ఉంది . తనతో నేను చేయబోయే నెక్స్ట్ సినిమా మాత్రం మంచి కామెడీ ఎంటర్టైనర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఓ ఆలోచన చెప్పాడు చాలా బాగుంది . ఇది చాలా స్పెషల్ డే. నా ఫేవరెట్ ఫిలిం జగదేకవీరుడు అతిలోకసుందరి రీరిలీజ్ అయింది.హిట్3 సక్సెస్ సెలబ్రేషన్ జరుగుతోంది. శ్రీ విష్ణు సింగిల్ సినిమా రిలీజ్ అయింది. శ్రీ విష్ణు వెన్నెల కిషోర్ కామెడీ చాలా అద్భుతంగా ఉందని అంటున్నారు. ఆ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను.అలాగే సమంత శుభం సినిమా గురించి కూడా చాలా మంచి రిపోర్ట్స్ వింటున్నాను అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలి. ఇండస్ట్రీ బాగుండాలి. ఈ సినిమా సందడి థియేటర్స్ లో ఎనర్జీ కంటిన్యూ అవ్వాలని కోరుకుంటున్నాను. కెరీర్ స్టార్ట్ అయినప్పటి నుంచి శేష్ కి నాకు మధ్య ఒక మంచి అనుబంధ ఉంది. హిట్2 తో అది మరింత పెరిగింది ఇప్పుడు మా ఇద్దరినీ స్క్రీన్ మీద చూడడం పర్సనల్ గా నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. థాంక్యూ సో మచ్. థాంక్యూ కార్తీ. మీరు ఇంకా సినిమా చూడాలి కాబట్టి ఎక్కువ డీటెయిల్స్ లోకి వెళ్ళను. శ్రీనిధి శెట్టిది ఫిల్టర్ లేని వ్యక్తిత్వం. చాలా హానెస్ట్ గా మాట్లాడుతుంది. తను ప్రమోషన్స్ కి చాలా హెల్ప్ అయ్యింది. అందుగాను ప్రొడక్షన్ తరఫునుంచి ప్రొడ్యూసర్ నానిగా థాంక్యూ చెప్తున్నాను. మృదుల క్యారెక్టర్ ని అద్భుతంగా చేసింది. వీఆర్వో వంశీ శేఖర్, చాయ్ బిస్కెట్ అనురాగ్ వీళ్లంతా ఒక ఫ్యామిలీ లాగా పని చేస్తారు. అలాంటి టీమ్స్ నాతో ఉన్నందుకు గ్రేట్ బ్లెస్సింగా భావిస్తున్నాను. హిట్ 3 వండర్ఫుల్ జర్నీ.ఒక బ్లాక్ బస్టర్ తో కంప్లీట్ చేస్తున్నాం.
2025 అటు కోర్ట్ ఇట హిట్ 3.. వెరీ మెమరబుల్ ఇయర్. 2026 దీన్ని మించి ల్యాండ్ చేయడానికి ట్రై చేస్తాం. థాంక్యూ సో మచ్'అన్నారు.

హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. ముందుగా మన దేశం కోసం మన సైనికులు పోరాడుతున్న విధానం చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. వాళ్లు గర్వపడేలా మనం జీవించాలి అనిపించింది. ఈ సెలబ్రేషన్స్ గురించి నానికి అడిగినప్పుడు ప్రభుత్వం మనకి అండగా ఉంది సైన్యం మనల్ని రక్షిస్తుంది అంతా నార్మల్ గా ఉండాలి, ఆ సందేశాన్ని జనాల్లోకి పంపిద్దాం అని అన్నారు ఆ మాట నాకు చాలా నచ్చింది. సినిమా విషయానికొస్తే హిట్3 ఆడియన్స్ అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. అర్జున్ సర్కార్ మృదుల ఫెంటాస్టిక్ గా ఉన్నారు. సినిమా థియేటర్లో మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. నా చిన్న అపీరియన్స్ కి చాలా మంచి కాంప్లిమెంట్స్ రావడం హ్యాపీగా అనిపించింది. త్వరలోనే మీ అందరిని థియేటర్స్ లో కలవాలని చూస్తున్నాను. అప్పటివరకు హిట్ 3 వైబ్ ని ఎంజాయ్ చేద్దాం' అన్నారు

ప్రొడ్యూసర్ దీప్తి మాట్లాడుతూ.. హిట్ 3 ట్రైలర్లో సర్వైవ్ అవ్వలేవు అనే ఒక డైలాగ్ ఉంది. ఆ డైలాగు నాని చిన్నప్పుడు నుంచి వింటున్నాడు. తను సినిమాల్లోకి వస్తాను అన్నప్పుడు మేమందరం కూడా ఇక్కడ సర్వైవ్ కాలేవు అని చెప్పేవాళ్ళం. కానీ ఈరోజు తను సర్వైవ్ అవ్వడమే కాదు చాలా గొప్పగా ఎదిగాడు. తనలాగా ఎందరో స్ట్రగుల్ అయినా వాళ్లని ఎదిగేలా చేశాడు. ఫ్యాన్స్ అందరితో కూర్చుని సింగిల్ స్క్రీన్ లో ఈ సినిమా చూడడం అమేజింగ్ ఎక్స్పీరియన్స్. నాని ఎప్పటికప్పుడు తనని కొత్తగా మలుచుకుంటున్నాడు. ఐయామ్ ప్రౌడ్ అఫ్ ఇండియన్, ఐయామ్ ప్రౌడ్ అఫ్ నాని. ఐయామ్ ప్రౌడ్ అఫ్ తెలుగు ఆడియన్. అందరికీ థాంక్యు.

హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ శైలేష్ గారికి ముందుగా థ్యాంక్. చాలా ప్యాషన్ తో ఈ కథ చెప్పారు అంతే ప్యాషన్ తో తీశారు. ఫ్యూచర్లో ఆయన మరిన్ని అద్భుతమైన సినిమాలు తస్తారు.



ఆయన సక్సెస్ నా సక్సెస్ గా భావిస్తున్నాను. మృదుల క్యారెక్టర్ కోసం నన్ను ఎంపిక చేసుకున్నందుకు ఆయనకి ధన్యవాదాలు. ప్రశాంతి దీప్తి గారికి థాంక్యూ. ఈ జర్నీలో ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా కెరీర్ బిగినింగ్ నుంచి ఎంతో సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్. నాని గారు చాలా సిన్సియర్ హానెస్ట్. నాని గారితో వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఇది వండర్ఫుల్ జర్నీ. సినిమాకి ఎంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్.

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా మనకోసం వీరోచితంగా పోరాడుతున్న మన సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నాను. సినిమా విషయానికి వస్తే.. మొదటి నుంచి ఈ సినిమాకి సపోర్ట్ చేస్తూ జనాల్లోకి తీసుకెళ్లిన మీడియాకి థాంక్యూ. మంచి కంటెంట్ ని ఆదరిస్తారని ఆడియన్స్ మరొకసారి ప్రూవ్ చేశారు. జనాలు థియేటర్స్ కి రాని సమయంలో ఒక మంచి హిట్ ఇచ్చారని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఆడియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులందరికీ థాంక్యూ సో మచ్. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర గారు సినిమాకి ఒక యూనిక్ టోన్ ని సెట్ చేస్తూ డిఫరెంట్ సెట్స్ ని వేశారు. ఎడిటర్ కార్తీక్ శ్రీనివాస్ గారు సినిమాకి చాలా స్టైలిష్ కట్ ఇచ్చారు. మిక్కీ జే మేయర్ గారు అమేజింగ్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ మ్యూజిక్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. డిఓపి షాను గారు అద్భుతమైన వర్క్ ఇచ్చారు ఆయనతో మళ్ళీ మళ్ళీ కలిసి వర్క్ చేయాలనే ఉంది. ఈ సినిమాకి పని చేసిన అందరి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. శ్రీనిధి శెట్టి మృదుల క్యారెక్టర్ ని అద్భుతంగా చేసింది. మైండ్ బ్లోయింగ్ యాక్షన్ చేసింది. ఎక్కడ కూడా డూప్ వాడలేదు. నాని గారితో జర్నీ స్టార్ట్ అయినప్పుడు నేను కొంచెం భయపడ్డాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. ఇష్టమైన వ్యక్తితో జర్నీ చేసినప్పుడు అనుకున్న స్థాయికి రీచ్ అవ్వాలని ప్రతి రోజు హార్డ్ వర్క్ చేస్తూ ఈ జర్నీ సాగింది. ఈరోజు ఈ సక్సెస్ మీట్ లో నాని గారిని ఇంత రిలాక్స్ గా చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని భావిస్తున్నాను. నాని గారితో 'ఐయాం ప్రౌడ్ అఫ్ యు శైలేష్' అనిపించుకోవడం గ్రేట్ మూమెంట్. ఆయన నా పక్కన ఉంటే ధైర్యంగా ఉంటుంది. ఆయన ఎప్పుడూ నా పక్కనే ఉండాలని కోరుకుంటున్నాను. రాజమౌళి గారికి థాంక్యూ. హిట్ ఫ్రాంచైజీ పై ఆయన ప్రేమ ఎప్పుడూ అలాగే ఉండాలని కోరుకుంటున్నాను. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

పావని మాట్లాడుతూ.. హిట్ లో నా క్యారెక్టర్ కంటిన్యూ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. నాని గారికి డైరెక్టర్ గారికి థాంక్యూ. హిట్ ఫ్రాంచైజ్ ఇంకా బిగ్గర్ కావాలని నాని గారు మరెన్నో మంచి సినిమాలు చేస్తూ యంగ్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు

యాక్టర్ శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. ఈ సినిమాలో భాగం కావడం మాటల్లో చెప్పలేని అనుభూతి. హిట్ తో నా కెరీర్ మొదలైంది. నాని గారికి డైరెక్టర్ శైలేష్ గారికి థాంక్యూ. నాని గారు నాకు ఇన్స్పిరేషన్ . ఆయన్నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

యాక్టర్ అమిత్ మాట్లాడుతూ.. నాని అన్నతో ఎప్పటినుంచో వర్క్ చేయాలని ఎదురుచూస్తున్నాను. హిట్ 3 తో అవకాశం రావడం చాలా ఆనందాన్నిచ్చింది. అందరికీ కంగ్రాజులేషన్స్. ఇలాంటి సినిమాలు మరెన్నో తీసి న్యూ టాలెంట్ ని ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను.

ప్రొడక్షన్ డిజైనర్ నాగేంద్ర మాట్లాడుతూ.. సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. నాని గారితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ గారు ఈ సినిమాని చాలా యూనిక్ గా డిజైన్ చేశారు. కంప్లీట్ ఇండియన్ సినిమాల ఉండాలని మొదట్నుంచి మేము డిస్కస్ చేసుకుని డిజైన్ చేయడం జరిగింది. ఈ సినిమా ప్రొడక్షన్ డిజైన్ కి వచ్చిన ప్రశంసలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756